పెద్దకథ

ప్రారంభం



# చిక్కతేని నల్లటోపీ

కన్నబాబు

**మా ఇంటికి రైలుస్టేషను ఇరవై మైళ్ళ దూరంలో ఉండేది. మరో ఊరు ప్రయాణంలాగా ఉండేది. అప్పుడు నాకు ఆరేళ్ళు.**

నా పదిహేనవ యేటికి యీ రెండింటి మధ్య దూరం సగానికి తరుక్కుపోయింది. నాకు ఇరవై యేళ్ళు వచ్చేటప్పటికి ఆదూరం రెండు మైళ్ళకి ముడుచుకు పోయింది. ఈ మార్పు తల్చుకుంటే నాకే ఆశ్చర్యంగా వుంటుంది.

ఇళ్ళు మారుతూ మావాళ్ళు క్రమేణా రైలు స్టేషనుకి దగ్గరగా వెళ్ళనూ లేదూ, దార్లో ఇళ్ళనీ, వీధుల్నీ పడగొట్టుకుంటూ రైలు పట్టాలు మా యింటికి దగ్గరగా రానూ లేదు. కానీ యీ రెండు బిందువులకీ మధ్య వున్న దూరం తగ్గిపోయిందనటంలో అబద్ధం లేదు. లెక్కల్లో వున్న అద్భుత్యం అవడం అక్షరాలా నిజమే. కాని ఒక నాటి నిజంలో వున్న శూన్యం అవతే అబద్ధం నిజమౌతుందని నమ్మడానికి నాకే సాహసం చాలదు. మరైతే ఇది మాత్రం నిజం—మా ఇంటికీ రైలు స్టేషనుకీ మధ్య వున్న దూరం తగ్గిపోవడం. దీనికి సాక్షులు ఒంటెద్దుబండి వెంకన్న, జటకాబండి సాయిబున్నూ. కాని వీళ్ళిద్దరూ ఇప్పుడు కీర్తి శేషులే! ఈనాటి సాక్షులు ఆటో రిక్షావాళ్ళూ టేక్సీవాళ్ళున్నూ. అయితే వీళ్ళ దూరాలూ బేరాలూ నిలకడ కావు. వీళ్ళ బళ్ళకు మీటర్లున్నా సాక్ష్యానికి సాహసించవు.

గోపాలం పంతులు రైల్వేలో చిన్న మేష్టుగా పింఛను తీసుకొని మా వెనక వీధిలో వారి స్వంత ఇంటికి చేరుకునే నాటికి అక్కడికీ రైలు స్టేషనుకీ అయిదు మైళ్ళు. ఇప్పుడు అతనుంటే ఎంత బావుణ్ణు! అది నా భ్రమ. నిజానికి రిటైరయిపోయిన చిన్న మేష్టు ఇంటికీ రైలు స్టేషనుకీ మధ్య దూరం ఎంత ఉంటేనేం? అయినా అనుకోక తప్పదు. అది అసంభవమే అని తెలిసినా అనుకోడం సహజమేకదా! అవును ఎంతబావుణ్ణు, అయిదు మైళ్ళు రెండు మైళ్ళకు కుంగిపోయిన యీరోజు గోపాలం పంతులు బతికే ఉంటే ఎంత బావుణ్ణు! ముప్ఫైయేళ్ళ క్రితం చచ్చిపోయిన ఆ చిన్నమేష్టు ఇంకా నా మెదళ్ళో మెదులుతూనే ఉంటాడు— ఇంకో వూరు మా వూళ్ళోనే మరో వీధిగా మారిపోయిందన్న విషయం గుర్తుకొచ్చినప్పుడల్లా.


గోపాలం పంతులు నిజంగానే చచ్చిపోయాడు. ఈ నిజం ఆ వీధిలో అందరికీ తెలుసు. బంధువులకి తెలుసు. రైల్వే అధికార్లకి తెలుసు. వూళ్ళో హరిదాసులకీ తెలుసు. ప్రత్యక్ష సాక్ష్యం— అతని భార్యకు తెలుసు. అందుకే ఆమె గాజులు తీసేసింది. బొట్టు పెట్టుకోడం మానేసింది. సైను పంచలేగాని అంచులున్న చీరలు కట్టదు. ఆమె పట్టు చీరలు వెరి సగంగా కూతురూ కోడలూ వాటాలు వేసుకున్నారు, ఆమె నగలతో పాటుగా. నూలు చీరలు కొన్ని బొంతల్లోకి వెళ్ళిపోయాయి. మరికొన్ని పత్తు గిన్నెలుగా కొత్త జీవితాలు గడుపుతున్నాయి. ఇన్ని సాక్ష్యాలు నిటారుగా కనిపిస్తున్నా నా మెదడులో మేట వేసుకుపోయిన గోపాలంపంతులు పంచభూతాల్లోనూ పచ్చి పచ్చిగా రంగరించుకు పోయాడని ఎందుకో నేను ఒప్పుకోలేక పోతున్నాను. మెదడులో మనిషి మెదలకుండ పడుంటే ఏ బాధా ఉండేది కాదు. కాని అప్పుడప్పుడూ ఎక్కడో దగ్గర అతను అవుపడుతూనే ఉంటాడు. అప్పుడు ఒళ్ళంతా ఝల్లుమంటుంది. "గోపాలం పంతులు కాదులే, అతన్ని పోలిన ఇంకెవరో అయ్యుంటాడ"ని నమ్మిక కలిగించుకొని తమాయించుకుంటూ వుంటాము. కాని, ఏం లాభం?

సిగ్నలరుగా ఉద్యోగం ప్రారంభించిన గోపాలం పంతులుకి తొందర్లోనే అసిస్టెంటు స్టేషను మాస్టరు ప్రమోషను దొరికింది. అందుకు అతన్ని అందరూ అభినందించారు, ఇద్దరు ముగ్గురు తప్ప. అతనూ ఆనందించాడు. అయితే అంత తక్కువ అనుభవంలోనే చిన్న మేష్టు అయిన గోపాలం పంతులు చివరదాకా చిన్న మేష్టుగానే ఉండిపోవడం చిన్న వింతగానే కనబడవచ్చు. కాని అందులో అతని తప్పు ఏమీ లేదు. నిజం చెప్పుకోవాలి మరి. పెద్ద మేష్టు అవగల అవకాశాలు రెండుసార్లు దొరికాయి. కాని సరిగ్గా ఆ సమయానికే రెండు సమస్యలు ఎదురయ్యాయి. పాపం, మొదటి అవకాశం వదులుకొని అల్లుడికి టిక్కెట్టు కలెక్టరు ఉద్యోగం సంపాయించి పెట్టాడు. తిప్పిరి మూడుసార్లు డింకీకొట్టినా వంశాన్ని నిలబెట్టిన ఏకైక కుమార రత్నానికి బుకింగ్ ఆఫీసులో గుమాస్తాగిరీ కోసం తన పెద్దమేష్టు ప్రమోషన్‌తోపాటు కలకత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పెద్ద కేకు కూడా క్రిస్మసు పండగ రూపేణా దక్షిణగా డి.పి.ఓ సాండర్సు దొరకి అర్పించుకున్నాడు. ఆనందంగా జారవిడుచుకున్న అవకాశం ఇది.

అప్పటికే గోపాలం పంతులు జీవితంలో పగలు రాత్రి, రాత్రి పగలూ అయిపోయింది. రాత్రో పగలో రోజుకు ఎనిమిది గంటలు నిద్ర

ఉంటె చాలు అతనికి. ఆ ఏనిమిది గంటల నిద్రా అతను ఎప్పుడైనా సరే, ఎక్కడైనా సరే నిరాటంకంగా తీసుకోగలడు. అదీగాక అతని మనస్తత్వమే వేరు. "ఉద్యోగం పురుష లక్షణం" అనే అన్నారుగాని, ఫలానా ఉద్యోగమే పురుష లక్షణమని గాని, లేక ఫలానా అంత ఎత్తు ఎదిగితేనే పురుష లక్షణమని గాని మన పూర్వీకులు నిర్వచించలేదు గదా! అంచేత ఏ వుద్యోగం అయితేనేం? "చిన్నా" "పెద్దా" డాబుసరు లెందుకులే అనుకున్నాడు. అటువంటి మనస్తత్వం ఉండడం కూడా ఒక విధంగా లాభమే అయింది లేకపోతే "పెద్ద మేష్టు" గోపాలం పంతులుకి కొడుకూ, అల్లుడూ నిరుద్యోగులే అని నలుగురూ అనుకోపోదురా! ఎంత పెద్దమేష్టయినా మూడు కుటుంబాలకి సరిపడ్డంత భవంతి ఇస్తారా రైల్వేవాళ్ళు? మూడు కుటుంబాలు పోషించాలంటే మజాకానా? ఉద్యోగం లేకుండా ఇంటో కూచోడం కూడా మజాకా కాదు. అయినా యథాశక్తి ఏవో వ్యాపకాలు చేస్తూనే ఉండేవారనుకోండి? కొడుకూ అల్లుడూనూ. మంగళవారం గుర్మసీన్నీ, బుధవారం బహల్కారోడ్డూ, గురువారం రైరంగపూరూ, ఆదివారం బాదంపహారూ వెళ్ళి సంతలో చవగ్గా కూరగాయలు కొనేవారు. టిక్కెట్టు లేకుండానే రైల్లో వెళ్ళొచ్చనుకోండి అయితే మట్టుకు? వెళ్ళిన వూళ్ళే వెళ్తూ, కొన్న కూరలే కొంటూ అలా ఎంతకాలం గడుపుతారు? అప్పుడూ అప్పుడూ టి. సి. రిపోర్టు చేసేవాడు అల్లుడు. టిక్కెట్లు అమ్మడం సరదా కొడుక్కి. అవి చిన్న స్టేషన్లు కాబట్టి చిన్నమేష్టు బాధ్యతలే ఆ పనులన్నీ, సిగ్నలింగు నేర్పునామని ఆదిలో కలకత్తా నుంచి "కట్టు, కడ" డమ్మీ తెప్పించాడు గోపాలం పంతులు. అక్షరాలన్నీ అల్లుడు తొందర్లోనే గుర్తుపట్టేసాడు. ఏం కావాలన్నా ఆ టెలిగ్రాఫు డమ్మీమీద "కట్టు కడ, కట్టు కడ" బజాయించి మామగారికి చెప్పేగలడు. కాని, పాపం, అదేం ఖర్మమో ఎంత నెమ్మదిగా కొట్టినా మామగారు చెప్పేది మాత్రం అల్లుడికి అర్థమయి చచ్చేది కాదు. అయితే గోపాలం పంతులుకి మాత్రం అనుమానం లేకుండా అర్థం అయిపోయింది. అంతే. మరక్కడితో ఆ ప్రయత్నమే విరమించుకున్నాడు మామగారు. కొడుకు అసలు ఆ డమ్మీ జోలుకే పోలేదు. అంచేత "పెద్ద మేష్టు" ప్రమోషన్ను ఆ ఇద్దరి కోసం ముడుపుకట్టి అవకాశం దొరగ్గానే ఉపయోగించేసుకున్నాడు— అడ్డాల తురుపు ముక్కల్లాగా.

ఏదైతేనేం చిన్న మేష్టు గోపాలంపంతులు చిన్నమేష్టుగానే ఉద్యోగం చాలించాడు. సొంత వూళ్ళో పనిచేస్తూ వుండగా రిటైరయాడు కాబట్టి సాధారణంగా రైల్వేవారు ఉచితంగా ఇచ్చే సామానుల వేగనూ, పశువుల వేగనూ అవసరం లేకపోయింది. ఒక రెండెడ్ల బండిలో గోపాలం పంతులు సామానంతా ఇమిడిపోయింది. బండి వెనక కమ్మలకి రెండు కన్నెలూ ముళ్ళు పడగానే దూడలు రెండూ




# బిళ్ల లేని నల్ల టోపీ

దాటుంతటవే అవుల పొదుగులకి పక్కగా నడిచాయి. తెల్లగుడ్డ కప్పిన నల్లగొడుగు నీడలో గోపాలంపంతులు పశువుల వెనక నడిచాడు, మేజోళ్ళు లేని పాదాలకు లేసూ, బకిల్సూ అవసరంలేని పంపుషూ లరక్షణతో. ఎప్పుడూ కట్టుకునే పంచే కట్టుకున్నాడు. ఎండ కాస్త ముదిరినా అలవాటు ప్రకారం పొడుగు చేతుల చొక్కా మీద రైల్వే వాళ్ళిచ్చిన తెల్ల కోటు వేసుకొని తల మీద చిన్నమేస్త్రి నల్లటోపీ పెట్టుకున్నాడు. కోటు ఇత్తడి బొత్తాల మీద బి. ఎన్. ఆర్ అన్న ముక్కాక్షరాలు ఒకదాంట్లో ఒకటి ఇరుక్కుని వున్నాయి. నల్లటోపీకి పిన్నుతో అతికిన ఇత్తడి బిళ్ళ మీద 'అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్' అన్న ఇంగ్లీషు పదాలు బిళ్ళచుట్టూ పరుచుకున్నాయి. బిళ్ళకి మధ్యగా మళ్ళీ ఆ బి.ఎన్. ఆర్. దొంతర అక్షరాలే లాంఛనంగా ముందుకు చూస్తున్నాయి. గోపాలం పంతులుకి పక్కగా కబుర్లు చెబుతూ పాయింటుమన్ అప్పారావూ, స్టేషను జమేదారు రంగయ్యా నడిచారు. అప్పటికి వారం రోజులు ముందే ఓ మంచి ముహూర్తాన వాళ్ళ వాటాలో పాలు పొంగించుకోటం జరిగిపోయింది కాబట్టి అప్పారావూ, రంగయ్యా బండిలో సామాను ఇంట్లో చేరవేస్తూ ఉండగానే గోపాలం పంతులు స్నానంచేసి మడికట్టుకున్నాడు. ఉద్యోగధర్మంలో దేశాలు చూసిన గోపాలంపంతులు బ్రాహ్మణ్యం నిలబెట్టుకున్నా ఛాందసానికి మాత్రం స్వస్తి చెప్పాడు. అందుచేత భోజనాలగదిలోనే అప్పారావుకీ, రంగయ్యకీ వడ్డించింది గోపాలం పంతులు భార్య – భర్త భోజనం అయ్యాక. నీలిరంగు పొట్టిలాగూ, పొట్టిచేతుల నీలిచొక్కా, నీలిగుడ్డ తలపాగాలతో అప్పారావూ, రంగయ్యా శలవు తీసుకున్నారు, భోజనాలవగానే. ఇద్దర్నీ వీధి చివర వరకూ సాగనంపాడు గోపాలం పంతులు. తిరిగివచ్చాక టేబిలుమీద వున్న నల్లటోపీ వేపు రెప్ప వాల్చకుండా కాస్సేపు చూసాక పిన్ను నొక్కి బిళ్ళను టోపీ నుంచి వేరుచేసాడు. శూన్యంగా దానివేపే చూస్తూ అప్రయత్నంగానే ఆ బిళ్ళని ఓసారి తన పంచతో తుడిచాడు. తనలోతానే చిన్నగా నవ్వుకొని బీరువా సొరుగు తెరిచి అమృతాంజనం డబ్బాలో భార్య నగలతో పాటూ దాన్ని భద్రపరిచాడు. కనుబొమ్మలు రెండూ రెండు బొటనవేళ్ళతోనూ ఓసారి తుడుచుకొని ముందుగదిలోకి వెళ్ళాడు గోపాలంపంతులు. సామాను సర్దుతున్నప్పుడే అప్పారావు ఫోటోలన్నిటినీ పొడిగుడ్డతో తుడిచి మేకులతో గోడలకి తగిలించాడు. వాటిని పరిశీలనగా పదినిమిషాలు చూసి క్రమబద్ధంగా వాటి స్థలాలని మార్చాడు గోపాలంపంతులు. ఒకవూరు నుంచి మరోవూరు బదిలీఅయి వెళ్ళినప్పుడు తీసిన గ్రూపు ఫోటోలు అవి. తేదీలూ, ఇతర వివరాలూ ఇంగ్లీషులో ప్రింటు అయి ఉన్నాయి వాటి మీద.

ఆరోజు గోపాలంపంతుల్ని సాగనంపడానికి ఒక్క అప్పారావూ, రంగయ్యే వెళ్ళేరంటే మిగతా ఉద్యోగులకి అతనిమీద గౌరవం తక్కువనో, అసలు లేనేలేదేమోఅని మాత్రం మనం అపార్థం చేసుకోకూడదు. బి.ఏ. వరకూ చదువుకొని ఇప్పుడిప్పుడు వచ్చిన కుర్రాళ్ళు తప్ప పెద్దమేష్టారితోసహా రైల్వే సిబ్బంది అందరికీ అతనంటే వెర్రి అభిమానం. డ్యూటీలో లేని ప్రతి ఉద్యోగీ చిన్న ఊరేగింపులాగా గోపాలంపంతుల్ని ఇంటి వరకూ సాగనంపదలుచుకున్నారే. కాని గత సాయంకాలం గ్రూపుఫోటో తంతు పూర్తి కాగానే ఉపన్యాసానికీ, ఉపదేశానికి చిక్కని పద్ధతిలో గోపాలంపంతులు మిత్రులందరికీ ధన్యవాదాలు చెప్పి, తాను డ్యూటీ పూర్తి చేసుకొని వెళిపోతున్నాననీ, వాళ్ళింకా డ్యూటీలోనే ఉన్నారు కాబట్టి తీరిక సమయాల్లో రెస్టు తీసుకోడమే మంచిదిగాని శరీరానికి ఎక్కువ శ్రమ కలిగించడం అంత మంచిదని కాదనిచెప్పి ఊరేగింపు ప్రయత్నం విరమించుకోమని ప్రార్థనలా వినబడే ఆదేశం జారీ చేసాడు. ఆ చెప్పే ధోరణిలో 'డ్యూటీ' అన్న పదానికి ఒక కొత్త నిర్వచనం ఇచ్చాడా అని అనిపించింది కొందరికి. కేవలం అతని మాటమీద ఉన్న గౌరవం చేతే ఊరేగింపు ప్రయత్నం మానుకున్నారు రైల్వేబృందం. బెంగాలీ బడాబాబూ మాత్రం ఆ రెండెడ్ల బండి వెనకాల రైల్వేపొలిమేర వరకూ వెళ్ళి, ఇన్స్టిట్యూటు అవతల మర్రిచెట్టు నీడలో ఆగి, వాళ్ళ ఆచారం ప్రకారం, గోపాలం పంతులు పాదాలకి నమస్కారం పెట్టాడు. భాష బాగా ఎరిగిన గోపాలంపంతులు బెంగాలీలోనే ఏదో చమత్కారంగా అన్నాడు. ఆ మాటకు బడాబాబూ జోరుగా నవ్వి గోపాలం పంతుల్ని కౌగలించుకున్నాడు.

కొత్త జీవితంలో మొదటి నెల రోజుల లోనూ గోపాలం పంతులు బంధుమిత్రుల ఇళ్ళకు నాలుగైదుసార్లు చెక్కరు కొట్టాడు. వాళ్ళూ అతనింటికి తరచు వచ్చేవారు. ఎంత మంది వచ్చినా, ఏ వేళప్పుడు వచ్చినా వాళ్ళందరికీ 'చా' కలిపి ఇవ్వడానికి విసుక్కునేది కాదు అతని భార్య. మరీ దగ్గర చుట్టాలూ, ఇళ్ళు బాగా దూరం ఉన్నవాళ్ళ భోజనాలు కూడా చేసి ఇళ్ళకి పోయేవారు. గోపాలం పంతులు మాట్లాడుతూ ఉంటే గంటలు నిముషాల్లాగా తిరిగిపోతూ ఉండేవి.



వెలువడింది!
జొన్నలగడ్డ లలితాదేవి
మొదటి నవల
విష్ణుమాయ
వెల : రు. 16/-
మీరెంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ నవల ద్వితీయ ముద్రణ వెలువడింది. నేడే మీ కాపీని రిజర్వు చేసుకొనండి.
వాహినీ పబ్లిషింగ్ హౌస్,
ఏలూరురోడ్డు, విజయవాడ 520002.
ఫోన్ నెం 73686.


నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు [illegible], సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖ లాడ్జి యందు ఉ. 8 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్,
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్డు, గుడివాడ-521301,
ఫోన్స్: 522 & 540


నేను జయచిత్రను ప్రేమించాను
కాని మంజుల
నాకు భార్య కావాలని మా అన్నయ్య ధర్మరాజు నించి వరం తీసుకుంది.
మనసొకచోట/మనువొకచోట/
స్వర్గం కన్న త్యాగం గొప్పదని
తీర్పు యిచ్చిన మా అన్నయ్యను
మరో ధర్మరాజుగా గౌరవించాలా?
మీరైతే ఏం చేస్తారు?
మీ
కమలహాసన్
చూడండి!
మరో ధర్మరాజు


# బిళ్ళలేని నల్లటోపీ

తన ముప్ఫై యేళ్ళ రైల్వే జీవితంలో లెక్కలేనన్ని అనుభవాలు అతనికి. ఎన్నిసార్లు విన్నా మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా చెప్తాడు తన అనుభవాల్ని. ఒక్కొక్కటీ ఒక్కొక్క కథగా రాయొచ్చు. అయితే కథలు చెప్పడమే గాని వాటిని కాగితం మీద పెట్టడంలో అభిలాషలేని గోపాలం పంతులు అనుభవాలు ఊరంతా చెప్పుకోడమే జరిగిందిగాని అచ్చులోకి మాత్రం రాలేదు. ఓ సారి బిసంకటక్కులో ఏం జరిగిందో తెలుసా? పోర్టరు డొంబురోగాడికి పెద్ద కుదుపుతో మలేరియా జ్వరం వచ్చింది. పాపం వాడికి ఆడదిక్కులేదు, గోపాలం పంతులుకి మరో మనిషి సాయం లేనట్టే. వాణ్ణి టేబులుమీద పడుకోపెట్టి ఇంట్లో ఉన్న రగ్గులన్నీ తెచ్చి వాడిమీద కప్పేడు. డిస్టెంటు సిగ్నలు దీపం మరి ఎవరు వెలిగిస్తారు? అది బ్రాంచిలైను. తక్కువ బళ్ళు. చిన్న వూరు ఇన్ని కారణాల చేత రాత్రంతా దీపం వెలిగించి ఉంచకూడదు. అనవసరంగా కిరసనాయిలు దండగ. అది రైల్వే అధికారుల ఆదేశం. అంచేత బండి వచ్చే ముందు అరగంట వెలగడానికి సరిపడ్డ కిరసనాయిలు మాత్రం పోసి సిగ్నలు దీపం వెలిగించాలి. ఆ రాత్రి మరి డొంబురోగాడు చావు బ్రతుకుల మధ్య కొట్టుకుంటున్నాడు. ఏం చెయ్యాలి? సిగ్నలు దీపం వెలిగించాలంటే మైలు దూరం నడవాలి. అర్ధరాత్రి. చిమ్మ చీకటి. దీపం వెలిగించకపోతే బండి అక్కడే ఆగిపోతుంది. గూడ్సుబండి అయితేనేం, ఆ వూళ్ళోనే ఆగకూడని బండి ఊరవతల డిస్టెంటు సిగ్నలు దగ్గర ఆగిపోతే ఎలాగు? 'ఛ' అలా జరగడానికి వీల్లేదనుకున్నాడు. ఓ చేత్తో పెద్ద కాగడా మరో చేత్తో కిరసనాయిలు సీసా పట్టుకొని తానే బయల్దేరాడు. సిగ్నలు మెట్లు నేర్పుగా ఎక్కి దీపం వెలిగించాడు. దిగబోతూ ఉంటే ఏం కనిపించిందనుకున్నారు? దర్జాగా కూచొని తనకేసే చూస్తోందొక పెద్ద ఎలుగ్గొడ్డు. దాన్ని భయపెట్టి తప్పించుకొని స్టేషనుకు తిరిగి వచ్చి లైను క్లియరు చక్రాన్ని సరిగ్గా సమయానికి డ్రైవరుకి స్వయంగా ఎలా అందిచ్చాడో గోపాలం పంతులే చెప్పాలి. మరోసారి ఝుషండపూరులో ఏం జరిగిందో విన్నారా? ఇది తప్పకుండా మీరు వినాలి. హెడ్డాఫీసు

## కాలిన మనసులు ...!

జ్ఞాపకాలు
ఆశ్చర్యపు రూపకాలు
రూపానుబంధం
ఆత్మీయ సంబంధం
ప్రేమ ప్రణయం
అనురాగం
భావోద్వేగ కుట్రలు
స్వర్గం నరకం
కాలిన మనసులు
అంతా గందరగోళం
అయోమయం !

— యస్. యస్. రెడ్డి

మంది గార్డుస్పెషన్ దొర పాలిష్ జరిగే తనిఖీకి వచ్చాడు. సెలూను షెడ్డింగులో వుంది. దొర పోయి ఒంటరిగా అవిస్సారా తప్పతాగి ఓ పల్లె పిల్లను పట్టుకున్నాడు. ఆ పిల్ల పాపం లబోదిబోమంది. ఆ గోల విన్న గోపాలం పంతులు పరుగులమీద సెలూనుకి వెళ్ళాడు. ఈలోగా వాళ్ళ గూడెం మూకల మందీ బాణా కర్రలతో పల్లెజనం కెరటాల్లాగా ఆ సెలూను మీద విరుచుకుపడ్డారు. వాళ్ళతో ఒరియా భాషలో ఎంత సముదాయింపుగా మాట్లాడాడు! పాతుకుపోయిన రాతి బొమ్మలాగ ఎదురు ప్రశ్న వెయ్యకుండా గోపాలం పంతులు చెప్పిందంతా విన్నారు. క్షణంలో సెలూన్లోని పిల్లని వాళ్ళ చేతుల్లో పెట్టాడు. రెండు రోజులు ఉండవలసిన దొర తెల్లారేసరికి సెలూనుతోసహా గాయబయ్యాడు. గార్డ్ రిచర్డ్‌తో మాట్లాడి ప్రత్యేకంగా వెళ్ళవలసిన గూడ్సు బండిని ఆపి అర్ధరాత్రి దొరగారి సెలూన్ని దానికి తగిలించాడు. బండి కదిలి వెళ్ళేవరకూ దొరగారు కిటికీ తలుపులు కూడా తెరవలేదు. సెలూను పెట్టెని గూడ్సు బండికి తగిలించడం ఏం అంత విశేషం కాకపోయినా, హోరుమంటూ ఎగిరెగిరి పడుతున్న కెరటాల్ని ఎలా ఆకట్టాడో అతని నోటంటే వినాలి. ఒకటేంటి తన ముప్ఫై సంవత్సరాల నౌకరీలోనూ గోపాలం పంతులు అనుభవాలు కోకొల్లలు. అవన్నీ కాగితం మీదికే వస్తే బి ఎన్ ఆర్. కి ఒక ముప్ఫై యేళ్ళ ప్రామాణిక చరిత్ర కాగా ఒక ఉద్గ్రంథంగా తయారవుతుంది.

ఫారు ఫారం డింక్ కొడితేనేం, అప్పటి ఇంగ్లీషు మా చక్కా రాయగలడు గోపాలం పంతులు. నిజంగా రాయాలనే అనుకుంటే ఓ పుస్తకం రాసే ఉండుడు. నాలుగు రాళ్లూ చేతికొచ్చేవి. కాని ఎందరో సహోద్యోగుల్నీ, చాలమంది ఆఫీసర్ని నవ్వులపాలు చెయ్యటం జరుగుతుందని గ్రంథ రచన ప్రయత్నమే తలపెట్టలేదు.

గోపాలంపంతులు సగర్వంగా, మహా ఆనందంగా చెప్పే కథలన్నీ పూలమొక్కలకి సంబంధించినవే ఎక్కడెక్కడ్నుంచి తెప్పించేవాడో ఆ పూల మొక్కల్నీ, విత్తనాల్నీ! ఓ కలకత్తా నా, ఓ పూనా నా, డార్జిలింగా చివరికి ఝార్సుగాం నర్సరీలనుంచి కూడ తెప్పించే వాడు. కాలం కాని కాలంలో, సరిపడని మట్టిలో కూడ వాటి ఎంత అద్భుతంగా పెంచాడో గోపాలంపంతులే చెప్పనక్కర్లేదు ఉత్సాహం వుండి వివరాలు తెలుసుకోవాలనుకున్నవాళ్లతో గార్డెన్‌గిచ్ ఫైళ్లల్లోని కాగితాలు కంఠాలు విప్పి చెప్తాయి. ఎంత చిన్న స్టేషను అయినా పారిశుధ్యానికీ, మొక్కల అందానికీ అతను పని చేస్తున్న స్టేషనుకే తరుచుగా మొదటి బహుమతి దొరికేది. పెద్ద దొర ట్రోఫీని పెద్ద మేస్త్రీ చేతికి అందిస్తున్నట్టూ ఉన్న ఫోటో రైల్వేవాళ్ల పత్రికలో పడితేనేం? అంత మాత్రాన గోపాలంపంతులు ఆనందం అరవీసమైనా తగ్గలేదు. ట్రోఫీ ఎవరు పుచ్చుకుంటేనేం? బహుమానం తాను పనిచేస్తున్న స్టేషనుకేకదా వచ్చింది! అదే అతనికి ఆనందం. ఆ మొక్కలూ, వాటి కొమ్మల్లోంచీ పొడుచుకు వచ్చిన రకరకాల, రంగురంగుల ఆకులూ, ఆ ఆకుల సందుల్లోంచీ దోబూచులాడుతున్న పువ్వులూ, అన్నీ అతని వేళ్లల్లోంచే పుట్టాయి; అతని చేతులమీదే పెరిగాయి. అదే అతనికి ఆనందం. తన కృషి ఫలించడమే ప్రధానం గాని ఆ కృషికి ప్రతిఫలం ఏమిటీ, ఎవరికి అన్న ప్రశ్నలే వేసుకోలేదు గోపాలంపంతులు. అడపా తడపా రైల్లు ప్రయాణాలు చేసేవాళ్లు ఏ స్టేషనైనా పూల మొక్కలతో అందంగానూ, ప్లాట్‌ఫారం శుభ్రంగానూ కనపడితే మంచినీళ్లు బండికి తెచ్చే పానీవాలానో, టీ, కాఫీ కుర్రాళ్లనో పిలిచి అడిగేవారు—"గోపాలంపంతులు యీ వూళ్లో పనిచేస్తున్నాడా?" అని. డ్యూటీలో లేకపోయినా తానూ పక్కగాఉండి పాయింటుమన్‌తోపాటు మొక్కలకి గొప్పులు పెట్టడమో, నీళ్లు పొయ్యడమో చేసినట్టే, పాసింజరు బండి వచ్చేముందూ, వెళ్లిపోయాక కూడ ప్లాట్‌ఫారం తుడిచే చప్రాసీకి పక్కగా తానూ ఉండేవాడు. తెల్లగుడ్డ కప్పిన నల్ల గొడుగు మొనతో సిగరెట్టు పీకల్నీ, చెత్త కాగితాల్నీ గుచ్చి, అవొక దొంతర కాగానే చెత్త కుండీలో జారవిడిచేవాడు గోపాలం పంతులు. అదొక తక్కువ పనిగా ఏతనూ అనుకోలేదూ, తన పనిలో అనవసరంగా వేలు దూరుస్తున్నాడన్న భావన చప్రాసీకీ కలిగేదికాదూ. ప్లాట్‌ఫాం మళ్లీ శుభ్రంగా కనపడగానే పరస్పరం సంతృప్తిగా చూసుకొని, ఇద్దరూ చిన్నగా నవ్వుకునేవారు.

డ్యూటీ చేస్తున్నా, మొక్కలకి గొప్పులు పెడుతున్నా, నిజానికి అన్ని సమయాల్లోనూ చిన్న నవ్వు గోపాలం పంతులు ముఖానికి అతుక్కొని వున్నట్టే పెదాల మధ్యనుండో నాశిక, చివరినుండో తెలుసుకోడానికి వటు దొరకని పద్ధతిలో చిన్న కూనిరాగం ఒకటి అతను విని పిస్తూనే ఉండేవాడు. కొత్తవాళ్లకి అది కూని రాగం. రోజూ విన్నవాళ్లకి అది పాత పాటే. అయినా వినుపు వచ్చేదికాదు పదే పదే విన్నవాళ్లు పదాలు తెలీకపోయినా అదే రాగాన్ని అడపా తడపా లంకించుకునేవాళ్లు ఆ రాగాలాపనంలో ఉండగా టెలిఫోను గాని మోగితే రిసీవరు ఎత్తినా రాగం పూర్తయ్యేవరకూ "హలో" అనేవాడు కాదు గోపాలంపంతులు.

ఓసారి డి. టి. ఎస్. జేమ్సుదొర తనిఖీకి గోపాలంపంతులు మంచి పనివాడే అని తెలిసినా ఉద్యోగధర్మం కాబట్టి జేమ్సు దొర స్టేషను డైరీ కాగితాలు వెనకా ముందూ తిప్పుతున్నాడు. తన పనేదో తాను చేసుకుంటూ కూనిరాగం అందుకున్నాడు గోపాలంపంతులు. దొర కళ్లు కాగితాలమీదే వున్నా చెవులు రెండూ గోపాలంపంతులు సంగీతాన్నే మెదడుకి పంపిస్తున్నాయి. తల ఎత్తి గోపాలం పంతుల్ని ప్రశ్నించాడు దొర—

"ఈజ్ దిస్ ది పాప్యులర్ సాంగ్ ఇన్ యువర్ లేంగ్వేజ్, పాల్?"

"యస్సార్"

"సౌండ్సు వెరీ ఇంటరెస్టింగ్."

"థాంక్యూ, సార్."


"విల్యూ ప్లీజ్ సింగిట్ ఎగెయిన్?"


"యస్సార్. నన్నునా నానానన నన్నునాన నన్నునా."

"వెరీగుడ్" అని దొర కూడ గోపాలం పంతులుతో గొంతు కలిపాడు—

"నన్నునా నానానన నన్నునాన నన్నునా."

తణిఖీ పూర్తి చేసి సెలూనుకి వెళ్లిపోతున్న దొర ఆ పదనాలనే పలికించుకుంటూ అల్లంత దూరం వెళ్లాక తిరిగి వచ్చి—





# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## నీరక్షీరాల సామ్యం

నీరక్షీరాల పోలికగల సామెతలు చాలా ఉన్నాయి. అమాయకులై, అందరు చెప్పేవి నిజమే అని నమ్మేవారిని గురించి "పాపం. ఆయన నల్లనివన్నీ నీళ్ళూ, తెల్లని వన్నీ పాలూ, అని నమ్ముతాడు" అని అంటారు. పాలూ, నీళ్ళూ కలిపివుంటే హంస మేలైన పాలనే తీసుకుని నీటిని విడిచి పెడుతుందని అంటారు.

పదిశేర్ల నీళ్ళలో పావుశేరో, అర్ధశేరో పాలు కలిపితే ఆ పాల స్వరూపం నశించి పోతుంది. ఆ పాలు నీళ్ళకిందనే లెక్క అవుతాయి. కాని, పది శేర్ల పాలలో పావుశేరు కాని, అర్ధశేరు కాని నీళ్ళు కలిపితే వాటికి పాల గుణం అబ్బి పాలుగానే చెలామణీ అవుతాయి. ఈ సామ్యాన్ని మంచి చెడ్డలకు తీసుకుంటారు,

పదిమంది చెడ్డవాళ్ళతో కలిసి ఒక మంచి వాడు ఉంటే వాడికిన్నీ చెడ్డగుణాలే అలవాటు అవుతాయి. అలాగే పదిమంది మంచివాళ్ళతో కలిసి మెలిసివుంటే చెడ్డవాడు కూడా మంచి వాడుగా చెలామణీ కాగలడు. తానేదయినా చెడ్డపనిచేస్తే-దానివల్ల తనలోచేరిన ఆమంచి వారికి కూడా చెడ్డపేరు-తన మూలంగా వస్తుందనే భీతికూడా కలగకపోదు. అందువల్ల అతడు క్రమంగానయినా తన చెడుగుణాలను పోగొట్టుకొని మంచి గుణాలకు అలవాటు పడతాడు. అందువల్లనే మన ప్రాచీనులు "సంసర్గజా దోషగుణా భవంతి" అని చెప్పి ఉన్నారు.

చెడ్డవాడు మంచివారి స్నేహంచేస్తే బాగుపడుటకు మంచి అవకాశం ఉన్నది.

మంచివాడు చెడ్డవారితో స్నేహం చేసి నట్లయిన ఆ చెడ్డవారి గుణాలే మంచివానికిన్నీ కలుగుతాయని సర్వసాధారణంగా చెప్తారు. ఆ మంచివాడు దృఢచిత్తుడై ఉన్నయెడల అతనికి చెడ వారితో ఎక్కువ పరిచయంఉన్నా చెడిపోడు అట్టివాడు ఎవరితో కలిసి మెలిసి వున్నా 'తామరాకుమీది నీటిబిందువు'వలె నిర్లిప్తుడుగానే ఉంటాడు. నీరక్షీరాలు కలిపివున్నప్పుడు హంస తనకుండే శక్తిసామర్థ్యాలవల్ల ఆ రెండిటినీ వేరుచేస్తుందని అంటున్నారు గదా!

ఆ విధంగానే మనుజుడు దుర్జనులతోకలిసి మెలిసి, అభేదంగా తిరుగుతూవున్నా, వారి గుణాలను నేటినీ అలవాటు చేసుకోక అంటకుండా, ముట్టకుండా వుంటాడు ఆ చెడు స్వభావం గలవారిని మంచి మార్గంలోకి త్రిప్పడానికి ప్రయత్నిస్తాడు. అది సాధ్యంకానప్పుడు తటస్థంగా ఉంటాడు. ప్రమాద పరిస్థితి ఏర్పడి నప్పుడు తప్పుకుని దూరంగా తొలగిపోతాడు. స్వాభావికంగా ఉత్తముడైనవాడు ఎట్టి పరిస్థితిలోనూ తన బుద్ధిని చెడ్డమార్గాలలోనికి పోనియ్యడు పోనిచ్చినవాడు ఉత్తముడని చెప్ప లేము.

"సార్, విల్యూ కయిండ్లీ టెల్మీ ది వర్డ్స్ ఆఫ్ ది సాంగ్?" అడిగాడు.

"యస్సార్" అంటూ పరమానందంతో గోపాలం పంతులు రాగాన్ని పదాల్లోకి మార్చి పాడాడు—"దొడ్డమ్మా? గోదావరిపుష్కరాల వింతలూ."

"వాటీస్ ది మీనింగ్ ఆఫ్ ది వర్డ్స్, సర్?" అడిగాడు ఆశగా దొర.

"ఇట్ ఈజ్ ఇంపాసబుల్ టు ఎక్స్‌ప్లెయిన్ సార్. ఇట్ ఐ టెల్యూ సార్, ఇట్స్ ఎ గ్రేట్ సాంగ్" అన్నాడు గోపాలం పంతులు.

## బిళ్ళలేని నల్లటోపీ

నిరుత్సాహం ప్రదర్శించకుండా నన్నా మరోసారి రాగాలాపన చేసి—

"వాటీస్ ది టెక్స్ట్ లైన్, సార్?" అడిగాడు దొర.

"ఐ రియల్లీ డోంట్నో, సార్." నిజం చెప్పేసాడు గోపాలం పంతులు, అసహాయతను ప్రదర్శిస్తూ.

క్షణంపాటు ఒకర్నొకరూ మూగగా చూసుకున్నారు. ఇద్దరికీ ఒక్కసారే నవ్వు వచ్చింది. కూడబలుక్కున్నట్టుగా ఇద్దరూ ఒకేసారి ఎత్తుకున్నారు రాగాలాపన—

'నన్నా నానానన నన్నానన నన్నా'

ఈ నన్నా రాగాన్ని ఆలాపిస్తూనే జేమ్స్ దొర సెలూనుకి వెళ్ళిపోయాడు. గోపాలం పంతులు చేతిని ఓసారి జోరుగా ఊడించి ఆ అరిగిపోయిన గ్రామఫోను రికార్డులాటి ఇక్కా మాటల బలంతో తన పనిలో మునిగి పోయాడు గోపాలం పంతులు. ఆ ముప్ఫై యేళ్ళూ తరగని నవ్వులాగా, ఆగని రాగం లాగా సాఫీగా సాగిపోయింది గోపాలం పంతులు జీవితం.

(ఇంకా ఉంది)

## పెద్దకథ

# బిళ్లలేని నల్లటోపీ



### కన్నబాబు

(గత సంచిక తరువాయి)

రిటైరయిన తర్వాత మూడునాలుగు మాసాల వరకూ గోపాలం పంతులు రైలుస్టేషను వేపు పోనేలేదు సరికదా అది తనకి సంబంధంలేని మరో ప్రపంచంలాగా భావించేవాడు. కాని మాటల మధ్యస్థంలో "ఈ పాటికి 'త్రీడౌను'కు లయిను క్లియరు అయ్యుంటుంద"నో 'ఫోరప్పుకి సిగ్నలు వాలుంటుంద"నో మాత్రం అంటూ వుండేవాడు.

పరామర్శలూ, రాకపోకలూ పల్చబడ్డాక గోడగడియారం ముళ్ళకి కీళ్ళనొప్పులు వచ్చాయేమో! గంటసేపటికి గాని పెద్దముల్లు పక్కనెంబరుకి చేరుకోలేక పోయేది. చిన్నముల్లు సంగతి సరేసరి నమ్మకం చాలక గాబోలు జేబు గడియారంతో తూకం వేసి తేడా లేదని తెల్సుకున్నాక చిరాగ్గా గదిలోనే ఓ మూలనుంచి మరోమూల వరకూ అదే పనిగా పచారు చేసేవాడు పగలంతా రోజూ ఇదేపని. ఒకటే గుడుగుడు గుంచం, గోపాలం పంతులు కొత్తజీవితంలో. క్షణం వదలకుండ అతని మొగాన ఎప్పుడూ కనిపించే నవ్వు పెదాల వెనకాతే ఆగిపోయింది – ఆ కూనిరాగం అతని ఊపిరితిత్తుల మడతల్లోలాగే గోపాలం పంతులుది తిరిగేకాలు కాక పోయినా వంగని నడుం మాత్రంకాదు. అంచేత యీ గుడుగుడుగుంచం మరి భరించలేక ఓ రోజు ఉదయాన్నే పెరట్లోకి వెళ్ళి పరీక్షగా చూసాడు. ఒక దొండపాదూ, ఒక పొట్లపాదూ మాత్రం కనబడ్డాయి. రెండింటిమీదా గొంగళీపురుగులేగాని ఆకులూ, పిందెలూ చెప్పుకోతగ్గంతగా కనబడలేదు. అంత పెద్ద పెరడూ ఓ దండకారణ్యంలాగా అవుపడింది నూతి వెనక పెరటి గోడకి దించిన ఆవుల పాలా, దానికి పక్కనే ఉన్న తాతలనాటి మావిడిచెట్టూ అది అడవి కాదని చెప్పడానికి సాహసించలేక బిక్కుబిక్కుమంటూ చూస్తున్నాయి ముసలి జాతికా మందార మినహా మరో పూలమొక్కా కనపడలేదు. పెరడంతా బాగుచేసి రకరకాల పూల మొక్కలతోనూ, క్రోటను మొక్కలతోనూ తీర్చిదిద్దితే ఎంత ముద్దుగా కనపడుతుందో! ఆ ఉత్సాహంతోనే మధ్యాహ్నం భోజనాల వేళవరకూ, మండుటెండలో పెరట్లోని డొంకని చిక్కులాగి కుప్పగా పోసాడు భోజనాలప్పుడు ఆ మాటా యీ మాటా చెబుతూ మధ్యలో దొర్లించింది అసలు విషయాన్ని భార్య వారి వాటాల ప్రకారం ఉమ్మడి హక్కు ఒక్క నూతిమీదేనట పెరడంతా పెద్దన్నగారు రామయ్య పంతులుదేనట. ఆవులకోసం పాక వేసుకోనివ్వటమే పెద్ద ఉపకారమట. తోటికోడలు అరగంటక్రితం జ్ఞాపకంచేసిన విషయాన్ని భర్తకు అందజేసింది "అలాగా!" అన్నాడు గోపాలం పంతులు, తెలీని అపరాధం ఏదో చేసి పశ్చాత్తాపం ప్రకటిస్తున్న గొంతుతో తోటిఉద్యోగులు రచ్చకెక్కాల్సొస్తుందిగదా అని గ్రంధ రచన విరమించుకున్నట్టే అన్నగారి మనసును నొప్పించడం జరుగుతుందేమో అని మరి ఆ పెరడు పేరే ఎత్తలేదు గోపాలం పంతులు.

వంటింటిలోంచి పడకగదిలోకి వచ్చి ఇంకా ఏదో ఆలోచిస్తూనే పట్టుపంచ మార్చుకుని మామూలు పంచ కట్టుకున్నాడు, ఒదులుగా ఉన్న జంధ్యాన్ని పంచకట్టులోకి దోపి, పక్కజేబులూ, పొట్టిచేతులూ వున్న ముతక బనీను వేసుకొన్నాడు. ఇంతలో చిలకలు చుట్టిన తమలపాకులూ, వక్కా అందించింది భార్య యాంత్రికంగానే తాంబూలం వేసుకొన్నాడు గడియారం గంటల ప్రకారం అప్పుడు సరిగ్గా ఒంటిగంటన్నరయింది వీధి వరండాలోకివెళ్ళి బైటకి చూసాడు. మబ్బులేని ఆకాశం మించి చిచ్చుకన్నుతో చూసు న్నాడు సూర్యుడు. మచ్చుకైనా పిట్టమనిషి కనపడలేదు వీధిలో తిరిగి పడక గదిలోకి వచ్చి మంచం మీద కూచున్నాడు దగ్గరగా నేల మీద చాప పరుచుకొని భారతం చదువుకుంటోంది భార్య

"ఎంతవరకు వచ్చింది, భారతం?" ఆత్రుతలేని గొంతుతో అడిగాడు.

"యుద్ధ పర్వం"

"అది చదివేసావుగా!"

"చదివాను గాని బాగా నచ్చిన భాగాలు మళ్ళీ చదువుతున్నాను"

"ఓహో, అలాగా!"

"చూసారా, వార్ధక్యం వచ్చినా భీష్మాచార్యులవారు ఎంత ఉత్సాహంగా వున్నారో!"

"వార్ధక్యానికీ ఉత్సాహానికీ లంకె ఏమిటే? కాలం ఎంత ముదుకి తోసినా గ్రహం స్వక్షేత్రంలో వుంటే ఉచ్చదశేమరి ఉత్సాహానికి కొదవేం వుంటుంది?"

"అదేంటోగాని, యుద్ధంలో చచ్చిపోయినా భీష్ముడు ఇంకా బతికున్నట్టే ఉంటుందండీ, భారతం చివరి వరకూనూ."

"అందుకే అంటారు యుద్ధంలో చచ్చిన వాళ్ళు జీవన్ముక్తులని."

"జీవన్ముక్తులు బాగుందిగాని, అందుకు

యుద్ధంలోనే చచ్చిపోవాలనడం విందుకో నాకు నచ్చటంలేదండీ"

"యుద్ధమంటే ఏమిటనుకుంటున్నావ్ ?"

"యుద్ధమంటే ... యుద్ధమే."

"మన్వెప్పుడేనా చూసావా ?" మిటకరిస్తున్న కళ్లతో నవ్వుతూ అడిగాడు గోపాలం పంతులు.

"అయ్యోబాబో! యుద్ధకాండ చదువుతుంటేనే కళ్లంట నీళ్ళు గిర్రున తిరుగుతాయి నాకు. యుద్ధం స్వయంగా చూస్తే మూర్ఛపోతానో! చచ్చేపోతానో, గుండాగిపోయి."

"అంతభయం దేనికే ? అదీ ఓ ఉద్యోగమే అనుకో."

"అయితే భీష్మాచార్యుల వారు ఉద్యోగం చేస్తూ చచ్చిపోయారంటారా ?"

"అనే అనుకోవాలి మరి"

"బాగుంది మీ వరస"

"కదూ ? యుద్ధం కాకుండా మరెక్కడో చచ్చిపోయాడనుకో, ఏ అడవిలోనో తావళం తిప్పుకుంటూ - అలాగే జరిగుంటే భీష్ముడు ఏమైపోయాడో వ్యాసుడికి కూడ తెలీకపోను."

"ఏమోగాని భీష్ముల వారు చచ్చిపోయినా బతికున్నట్టే అనిపిస్తుంది నాకు"

"ఏమో ఏమిటి ? చెప్పాగా, ఉద్యోగ ధర్మంలో తనువు చాలించాడు కాబట్టే"

"మరి, ఆ రోజుల్లో కూడ పింఛను అనేదివుంటే భారతం కథ ఏ విధంగా నడిచేనో ?"

"ఏ విధంగా నడిచేదో! పెంచి అనుమానమే వచ్చింది నీకు. నడిచేదో నడుం విరిగి పడిపోయేదో మనమెలా చెప్పగలం ? నీ సందేహాలింక చాలుగాని కూరల సంచీ అందుకో" అని భార్య నాదేశించాడు, మూలనున్న తెల్లగుడ్డ నల్లగొడుగును తీస్తూ.

"ఇంత ఎండలో బజారు కెందుకండీ?' అని అన్నా భర్త ఆదేశాన్ని పాటించిందా యిల్లాలు.

కూరలసంచి మడతపెట్టి చొక్కా పక్క జేబులో దూర్చాక గడప దాటుతూవుంటే అంది భార్య, అకర్షణ తరగని కంఠం, మాటల్లోకూడ కనబడే నవ్వు ముఖంతో


"తొందరగానే వచ్చేస్తారు కదూ ?"

ఇంజను పొగ, వాటరు కోలం దగ్గర కాలుతున్న సిండరు బొగ్గుల పొగవాసనా, అల్లంత దూరంనుంచి గుర్రుపెట్టి ఒకటి తానుగా జోరుగావచ్చి నిలబడి వుండిన పెట్టెల వరసలో చివరదాన్ని 'ధన్ను' మని 'ఢీ' కొట్టినప్పుడు వచ్చిన చప్పుడూ, తాము రైలుస్టేషను పాట్‌ఫారం మీద నిల్చుని వున్నట్టూ తెలియజేసాయి గోపాలం పంతులుకి. సిండరు బొగ్గు పొగవాసన ఓసారి గట్టిగా పీల్చాడు. స్టేషను నాలుగు మూలల్లా పరకాయింపుగా చూసాడు. దాని ఇంజను చిమ్నీలోంచి వస్తున్న దట్టమైన నల్లటి పొగ ఆకాశంలో మేఘాల్లాగా ఆకారాలు దిద్దుకుంటూవుంటే, తన బరువంతా గొడుగు మీదే మోపి, మెడకాయ మరీ పొడిగించి అటువేపే చూపునిలిపాడు గోపాలం పంతులు ఆనందం పొంగులు పొంగులుగా దొరుకుచ్చి పడింది. అప్రయత్నంగా కంఠం కదిలి 'సన్నగా' కూనిరాగం ఊడిపడింది. ఇంతలో బెంగాలీ బడాబాబూ పలకరించాడు, నమస్కారాలు



చెబుతూ. సిండరు బొగ్గుల కుంపటి మీద వేడిచేసిన 'చా' రెండు కప్పుల్లో పోసి టీస్టాల్ రాంగులాం ఇద్దరికీ చెరోకప్పు ఇచ్చి సలాములు చెప్పాడు. అంతలో మరో నాలుగైదు పాత మొగాలు ఆనందంగా పలకరించాయి గోపాలం పంతుల్ని అంతే. అక్కడే వుండిపోయాడు అతను, హౌరామెయిలు వెళ్ళిపోయేవరకూ.

మెయిలు బండి వెళ్ళాక ఎంగిలాకుల్నీ, చెత్తకాగితాలనీ గొడుగు మొనతో దొంతరగా గుచ్చి, కుండీలో దిగజార్చాక పరిచయమ్తులకి 'గుడ్‌నైట్' చెప్పేసి ఇంటి ముఖం పట్టాడు గోపాలం పంతులు. దార్లో సత్యనారాయణ మూర్తి ఆలయంలో పదినిమిషాలు ఆగి, చెరువుగట్టు సిమెంటు బెంచిమీద కాస్సేపు కూచ్చొని, ఇల్లు చేరుకునేసరికి రాత్రి





# బిళ్ళలేని నల్లటోపీ

తొమ్మిదిన్నరయింది. ఎందుకింత ఆలశ్యం అయిందనిగాని, ఎక్కడికెళ్ళావని గాని భార్య ప్రశ్నించలేదు "వంట చల్లారిపోతోంది, తొందరగా మడి కట్టుకోండి" అని మాత్రం అంది, సన్నగా నవ్వుతూ స్నానం చేసాక భోజనంచేస్తూ తానే అన్నాడు – "అలా స్టేషనవేపోసారి వెళ్ళేనే" అని ఆ మాటలకి ఆమె మళ్ళీ చిన్నగా నవ్వుకుంది – ఆ విషయం ముందుగానే తాను గ్రహించుకుందన్న అర్థాన్ని స్ఫురింప జేస్తున్నట్టుగా. భోజనం అయ్యాక పడకగదిలో కెళ్ళి పక్కమీద వాలేడోలేదో మత్తుమందు జల్లినట్టూ నిద్ర పట్టేసింది గోపాలం పంతులుకి. వంటింటి పని పూర్తిచేసుకొని పడకగదిలోకి వచ్చి పసిపాపడిలాగా నిద్రపోతున్న భర్తను చూసింది. ఆ ముదలో నిద్రపోతున్న అతన్ని చూసిన ఆమె మనసు సంవత్సరాల ద్వారాల్లోంచీ పరుగులుతీస్తూ గతంలోకి పారిపోయింది.

చిలక్కొయ్యమన్న చొక్కా జేబులోంచి మడిచేఉన్న కూరల సంచీని వంటింట్లో మేకుకి తగిలిస్తూ ఆ వుత్తి సంచీనే ఆప్యాయంగా ఓసారి బుగ్గలకి అద్దుకుంది. అతిగావమ్తున్న నవ్వును దాచుకుంటూ. ఆ నవ్వు పాతనవ్వుకాదు కాపరానికి వచ్చిననాటి లేతనవ్వే అది వింత మహా ఆనందంకలిగినా లేత పెసరకాయల్లాంటి పల్చని ఆమె పెదాలు విడీవిడనట్టే ఉంటాయి, ఆమె జెడలోని విడీవిడని పూలచెండులాగే ఆమె ఆనందం అంతా బుగ్గల్లో తేరిన ఆవగింజంత లోత్తుల్లోనే కనబడుతుంది ఆ ఆనందం తోనే తిరిగి పడకగదిలోకెళ్ళి, భర్త మంచానికి పక్కగా నేలమీద చాప పరుచుకొని అతని వేపే చూస్తూ దిండును సర్దుకుంటున్న ఆమె వయసంమూస్తే కాలం దురాక్రమణంతా మనిషి శరీరానికే పరిమితం అవుతుంది గాని మనసు నిడను కూడా తాకడానికి సాహసించదని తెలుస్తుంది

మరుచటి రోజు నుంచీ మధ్యాహ్నం సరిగ్గా రెండు గంటలకి బయలేరి, సరాసరి రైలు స్టేషనకి వెళడం తిరుగు దార్లో సత్యనారాయణమూర్తి ఆలయంలో పది నిమిషాలూ, చెరువుగట్టు సిమెంటు బెంచి మీద కాస్సేపూ ఆగాక రాత్రి తొమ్మిదిన్నరకి ఇల్లు చేరుకోడం నిత్య కార్యక్రమం అయిపోయింది గోపాలం పంతులు రిటైరు జీవితంలో హరికథలు ఉన్న రాత్రి మాత్రం యీ కార్యక్రమంలో చిన్న మార్పు ఉండేది. స్టేషను నుండి సరాసరి యింటికే వచ్చి, భోజనాలయాక నాళంవారి సత్రానికో, కన్యకా పరమేశ్వరీ ఆలయానికో హరికథా కాలక్షేపానికి భార్యాసమేతంగా వెళ్ళేవాడు

చిన్న గమ్యస్థానం చేరుకునే వరకూ ఎక్కడికో తెలీదు ప్రయాణం మరి ఇవాళ అలాకాదుగా! అంచేత ఆ బిళ్ళలేని చిన్న మెష్షు నల్లటోపీని దులిపి తలకి తగిలించుకున్నాడు, ఇత్తడి బొత్తాలు తీసేసిన తెల్ల




3 BF/ZA/8781 Tel

కోటు వేసుకున్నాక నీడను ఇచ్చే ఆ తెల్లగుడ్డ వల గొడుగు నీడలాగా తోడుగా ఎప్పుడూ ఉండాల్సిందే గోపాలపంతులుతోపాటూ.


కాలం గడుస్తున్నకొద్దీ అదిగో ఆ దట్టమైన నల్లటి ఇంజను పొగా, రైలు కూతా, షంటింగు బండి చప్పుళ్ళూ, తెల్లటి సిండరు బొగ్గు పొగ వాసనా తన జీవితపు పొరలడబ్బాలో ఎన్నటికీ నిండుకోడానికి వీలు పడని పరికరాలని గ్రహించుకున్నాడు గోపాలం పంతులు.

రిటైరైన కొత్తల్లో గోపాలం పంతులికి స్టేషనో అందరూ పరిచయస్తులే. రాంగులాం సలాములు చెబుతూ ఓసారికోసారి బలవంతంగా 'చా' ఇచ్చేవాడు గుడ్సుషెడ్డూ, పార్సెల్సు ఆఫీసూ, బుకింగ్ ఆఫీసులకీ వెళ్ళి పాత పరిచయస్తుల్ని పలకరిస్తూ వుండేవాడు. అందరూ ఆనందంగా కబుర్లు చెప్పుకునే వారు, పాత రోజుల్ని నెమరువేసుకుంటూ. అయితే చిన్న మేష్టు గదిలోకి వెళ్ళినప్పుడు కలిగిన ఆనందం ఇంకోచోట దొరికేది కాదు అతనికి. చిన్నమేష్టు గదిలో ఎత్తు మేజాబల్ల మీద కూచొని కొత్త చిన్నమేష్టుకి సలహాలివ్వడం, ప్రతి విషయం వేళకు జ్ఞాపకం చెయ్యడం తన బాధ్యతగా భావించేవాడు చాల వరకు ఆ చిన్నమేష్టు పని తానే స్వయంగా చేసేవాడు. టోకెను దిమ్మ పిడిని రెండు మూడుసార్లు నొక్కి పక్కకి తిప్పగానే జర్రుమంటూ దొర్లుకొచ్చేది టోకెను ఉండ, పాత చెయ్యేగదా అన్న భరోసాతో. టెలిఫోన్లో పెద్దగా అరుస్తూ పక్క స్టేషనుకీ, కంట్రోలరుకీ చెప్పేవాడు టోకెను నెంబరు రైలు బండి రాగానే వెదురు చక్రాలకి తోలు బెల్టుతో కట్టిన టోకెను ఉండను విప్పి గోపాలం పంతులు చేతికే ఇచ్చేవాడు జమేదారు. దిమ్మకి పైభాగంలో వున్న కన్నంలో ఆ టోకెను ఉండను వేసి పిడిని ముందుగు లాగి పక్కకి తిప్పగానే దిమ్మ టోకెను ఉండను లడ్డుండలాగా మింగేసేది పెద్దగా అరుస్తూ కంట్రోలరుతో చెబుతూ వుంటే ఆ టోకెను నెంబరు డైరీలో రాసుకునేవాడు కొత్త చిన్న మేష్టు.

గోపాలంపంతులుమీద గౌరవాభిమానాలు స్టేషనికం మాత్రమేకావు. ఇంజన్లో డ్రైవర్లూ, ఖలాసీ, ఫయిర్మనూ లగాయితూ గార్డూ, బ్రేక్స్‌మన్, టి. టి. సి., టి. టి. ఐ. ల వరకూ సర్వ వ్యాప్తంగా ఉండేది. ఆరోజుల్లో మెయిలు బండి డ్రైవర్లూ, గార్డులూ తెల్ల వాళ్ళే. వారి అసలు పేర్లు ఏవైనా వాళ్ళని 'హలో, జాన్' అనో, 'హలో, చార్లీ' అనో సంబోధించేవాడు గోపాలంపంతులు. వాళ్ళందరికీ అతను 'హలో, పాల్'

పాసింజరు బండి రాగానే 'టీ' 'కాఫీ' కుర్రాళ కన్న, జీడిపప్పు అరటిపళ్ళ వాళ్ళ కన్న, లైసెన్సు కూలీలకన్న ఎక్కువహడావుడి గోపాలంపంతులే. బండి ఆ చివరనుండి యీ చివర వరకూ తెగ తిరుగుతూ మధ్య మధ్య చిన్నమేష్టు గదిలోకి వెళ్ళి లైను క్లియరు వచ్చిందో లేదో, టోకెను నెంబరు డైరీలో రాయడం కొత్త చిన్న మేష్టు మర్చిపోయాడేమో ఓ కంట చూస్తూనే వుండేవాడు. సిగ్నలు వాలి, గంట కొట్టగానే గార్డు విసిలు వూది ఆకుపచ్చ జండా ఆడించేసరికి అప్రయత్నంగా తానూ చేతిని ఆడించేవాడు— చేతిలో జండా లేకపోయినా. బండి ఘుప్‌ఘుప్‌మంటూ ప్లాట్‌ఫారం దాటగానే ఎంతో బరువు తీరిన సంతోషంతో చిన్నమేష్టు గదిలోకి పోయి ఆ ఎత్తు మేజాబల్లమీద కూచొని కొత్త చిన్నమేష్టుకి ఆ బండి విశేషాలు చెప్పేవాడు ఏదో ఒక కథ రోజూ వుంటూనే వుండేది గార్డు పెట్టెకి పక్కనే వున్న కుక్కల పెట్టె ఖాళీగా లేని రోజున కుక్కలమీదే కథలన్నీనూ ఆ రోజుల్లో ఉండే కుక్కలు మచ్చుకైన ఇప్పుడు కనపడవే! కూడా వాటిని తీసుకెళ్ళారో, కాల్చి చంపేసారో ఆ దొరలు! ఇలా ఆనందంగా కబుర్లతో రైల్వే కార్యకలాపాలతో కాలం తేలిగ్గా సాగిపోతున్నాది గోపాలంపంతులు రిటైరు జీవితంలో.

గోపాలంపంతులు రిటైరయిన రెండేళ్ళకి బెంగాలీ బడాబాబూకి బదిలీ అయింది ఆ సందర్భంలో రైల్వే బృందం ఫోటోగ్రాపు ఏర్పాటు చేశారు. సాంప్రదాయంగా వస్తున్న ఆచారం ఇది. గ్రూపు ఫోటోలో గోపాలం పంతులు కూడ ఉండాలా వద్దా అన్న విషయంమీద పెద్ద చర్చే జరిగింది. చివరికి సవతరావిదే గెలుపు. పాపం గోపాలంపంతులికి యీ తెరవెనుక భాగోతం తెలీనే తెలీదు. అతను ఫొటోగ్రాఫరుకి పక్కగా నిలబడి ఆనందంగా అందర్నీ చూస్తూ, మీట 'క్లిక్' మనగానే పరమానందంతో 'బడాబాబుకీ జై' అని కరతాళధ్వనులు చేశాడు. పూర్వం లాగా అందరూ కాకుండా చిన్నతరహా ఉద్యోగులు మాత్రమే గోపాలం పంతులు ఉత్సాహాన్ని పంచుకున్నారు. బడాబాబూ వెళ్ళిపోతున్నప్పుడు రైలు దగ్గర మొట్టమొదటి పూల మాల గోపాలం పంతులే వేసాడు. గులాబి పూలమాల అది మిగతవన్నీ బంతీ, సంది వర్ధనం దండలే. వేసినవాళ్ళు, జెమెదార్లూ, కేబినువాళ్ళూనూ. క్రోటను ఆకులతో అలంకరించిన చావంతి పూలగుత్తి ఒకటి ఇచ్చి రాంగులాం బడా బాబు పాదాలకి నమస్కారం పెట్టాడు. కొత్త పెద్దమేష్టు కరచాలనం మాత్రంచేసి "ఆల్ ది బెస్ట్ విట్ పి.కె పి!" అన్నాడు. వెనుక నుంచి ఓ గొంతు వినిపించింది .. 'బదిలీ అయి మరో వూరువెళ్తూ వుంటే పూలమాలలూ, పంచాయితీలూ



వీందుకో! బానిసత్వం మన వాళ్ళలో బాగా జీర్ణించుకుపోయింది' అని.

బడా బాబు వెళ్ళిపోయిన ఆరు మాసాలికి రాం గులాం మా వూరికి ఆఖరి సలాం కొట్టేసాడు అతని కాంట్రాక్టు కాలం అయిపోయింది. ఆనవాయితీ ప్రకారం మరో మూడేళ్ళు పొడిగింపు కోసం పెట్టుకున్న అర్జీ ఈసారి మంజూరు కాలేదు. టీస్టాల్‌కి కొత్త యజమాని వెంకయ్య అతని బంధువెవరో గార్డెన్ రీచ్‌లో పెద్ద ఉద్యోగమే చేస్తున్నాడు స్వతంత్ర భారత పౌర లక్షణాలతోనే ప్రారంభమయింది వెంకయ్య యాజమాన్యం. వెట్టి చాకిరికి స్వస్తి 'టీ' కాఫీలు కావలసిన వాళ్ళు దమ్మిడీ పైసలతో సహా డబ్బు ముందుగా చెల్లించుకోవల్సిందే బడా బాబే కాదు, బడాబాబు బాబైనా అంతే. అది వెంకయ్య హుకుం. రాం గులాం హయాములో వుండే టీ, కాఫీ కుర్రాళ్ళల్లో సగం మంది వేరే ఉద్యోగాలు వెతుక్కోవల్సి వచ్చింది.

గోపాలంపంతులు రైలుస్టేషను నిత్య యాత్ర నిరాటంకంగా సాగుతూనే వున్నా ఇప్పుడు అతను ఆఫీసు గదుల్లోకి వెళ్ళడం తగ్గించాడు, పలకరించిన వాళ్ల సంఖ్య పలచబడి పోయింది పాసింజరు బండీ, మెయిలు బండీ వచ్చేముందూ, వెళ్ళిపోయిన తర్వాతా యధా ప్రకారం ప్లాట్‌ఫారం మీద చెత్తని గొడుగు మొనతో పోగుచేసి కుండీలో రోజూ పోస్తూనే వున్నాడు. పూర్వం కన్నయీ చెత్త మరీ ఎక్కువైంది— ముఖ్యంగా అరటి, నారింజపళ్ళ తొక్కలూ; సిగరెట్టూ, బీడీపీకలూను. కిళ్ళీ ఉమ్మిన మరకల విషయం వేరు నీళ్ళతో కడుగుతేనేగాని అవి పోవు. పూర్వం అటువంటి మరకలు అతను ప్లాట్‌ఫారం మీద ఎప్పుడూ చూడలేదు. అంటే అతను చూడకముందే ఆ మరకల్ని స్వీపర్ కడిగేవాడో లేక ప్రజలు ప్లాట్‌ఫారం మీద ఉమ్మేవారు కాదో తెలీదు. ఓ నాడు ప్యాసింజరు బండి వెళ్ళిపోగానే చెత్తని గొడుగుతోపోగుచేస్తున్నాడు గోపాలంపంతులు. తుడిచే మనిషి బెంచీమీద కూచొని సిగరెట్టు దమ్ము లాగుతున్నాడు ఆ స్వీపర్ కొత్తవాడవటం చేత గోపాలం పంతులు అతగాణ్ణి గుర్తుపట్టలేదు. ప్లాట్‌ఫారం శుభ్రంచేసాక చిన్నమేష్టి గదివేపు వెళ్తున్న గోపాలంపంతుల్ని చూసి ముసిముసి నవ్వులతో సిగరెట్టు పొగ

# బిళ్ళ లేని నల్ల టోపీ

తెరమాటు అయిన మొగాన్ని తెల్లటి జేబు రుమాలుతో తుడుచుకున్నాడు ఆ కొత్త స్వీపర్.

చిన్నమేష్టి గదిలో ఆ ఏతు, మేజాబల్ల మీద ఇంకెవరో కూచున్నాడు కబుర్ల ఉత్సాహంలో చిన్నమేష్టి గోపాలం పంతుల్ని పలకరించలేదు. గోపాలం పంతులు కాస్సేపు అక్కడే తచ్చాడేడు వాళ్ళ కబుర్లకి అంతూ లేదూ, హాంపపాదూ లేదూ మరో రెండు గంటలకిగాని రాదు మెయిల బండి అంతవరకూ ఏం చెయ్యాలో తెలీక, అక్కడే మరి ఉండలేక, ప్లాట్‌ఫారం మీద కొచ్చి ఆ చివరనుండీ యీ చివర వరకూ రెండు మూడుసార్లు పచారు చేసాడు ఎండ తీవ్రంగానే వున్నా గొడుగు విప్పలేదు ఎందుకో. చెమటకి తడిసిన చొక్కాని మధ్య బొత్తాం దగ్గర పట్టుకుని కాస్త ముందుకి లాగి కాలరు సందులోంచి కడుపు మీదకి ఊది చొక్కాని మెల్లగా జాడిస్తూ ఉంటే అతని దృష్టి తొలిసారిగా మొక్కలమీద పడింది


జీవితం

కొందరికి తలకెక్కుతుంది
కొందరి తలపైకెక్కుతుంది
కొందరికి తలకెత్తుతుంది
కొందరి తలమొత్తుతుంది.

తత్వాలు

మహారాజులు బోధించేది సహితతత్వం
మహానుభావులు శోధించేది మహిత తత్వం
మానవులు సాధించేది 'మని' 'షి'తత్వం!!

ఆమె

సీవ్‌లెస్ అయితే అదోలా చూస్తారు
షేవ్‌లెస్ అయితే లొట్టలే వేస్తారు
హెల్ప్‌లెస్ అయితే పగలే దోస్తారు!

స్లోగన్

నిబ్బరంగా వాగుతుంది
నిదానంగా పేలుతుంది

— పరిగి రాధాకృష్ణ


ఎండి రాలిపోయిన ఆకులు మొక్కల కింద మళ్ళలోనే ఉన్నాయి మొక్కల్నింకా అంటిపెట్టుకున్న ఆకులు నీళ్ళు లేక ఎండి, వాలిపోయి ఉన్నాయి బాధగా ఓ కోటనుమొక్క దగ్గరకొచ్చి రాలిన ఆకుల్ని తీసి పోగుచేస్తూ వుంటే, ఎక్కడ్నుంచి చూసాడో మరి, జమెదారు రంగయ్య గబగబా వొచ్చి, బొంగురుపోయిన గొంతుతో అన్నాడు "పంతులూ, ఆటిజోలి మనకెందుకులే, ఆట్నిక్కడ ఒగ్గేత్తేనే మంచిది పెద్ద మేష్టు సూతే అగ్గి నిప్పయిపోతాడు" ఆ మాటలకి గోపాలం పంతులు కూర్చున్నవాడు కూర్చున్నట్టే బొమ్మలాగా వుండిపోయాడు కాస్త తేరుకున్నాక తలెత్తి రంగయ్యవేపు చూసాడు— ప్రశ్నార్థకంగా "ఏటి సెప్పమంటావ్, పంతులూ! మంచి మంచి మొక్కలన్నీ బంగాళాకి చేర్చించేసినాడు పెద్ద మేష్టు ఇక్కడి మొక్కల్ని ఓరూ ముట్టుకోకూడదంట ఆయనగారంగ్నె మరది యెందుకొచ్చిన పికులాట పంచాంగం మనకెందుకు సెప్పా? ఆటి కర్మ అంతే అని వొదిలేసుకుంటే సరిపోద్ది" అన్నాడు. "మరైతే మొక్కల్ని ఇప్పుడు ఎవరు చూస్తున్నట్టూ?' అడిగాడు గోపాలం పంతులు, నెమ్మదిగా లేచి నిలబడుతూ "దిక్కులేనోళ్ళ నెవరు చూత్తారో నువ్వే సెప్పు" అన్నాడు రంగయ్య పొంగుకొస్తున్న కన్నీళ్ళని రెప్పల వెనకే ఆపుకుంటూ, మనసు చివుక్కుమన్నా చేతుల్లో ఆకుల్ని అక్కడే జారవిడచి అడుగులు ముందుకు పోనిచ్చాడు గోపాలంపంతులు. అవుపడని బాధతో అలా వెళ్ళిపోతున్న అతన్ని చూసి రెప్పలమీద తడిని పీలి తుండుగుడ్డతో తుడుచుకుంటూ పెద్దమేష్టి గదివేపు వెళ్ళిపోయాడు రంగయ్య.

గోపాలంపంతులు మెదడంతా గుల్లబారింది, గుండెలో ఏదోగుబులు పుట్టినట్టే. ఆ అవస్థలో అప్రయత్నంగానే రైలుపట్టాలకి పక్కగా వున్న కాలిదారంట నార్త్ కేబిను వేపు నడిచాడు. పాత పరిచయమ్మే అప్పల్నాయుడే డ్యూటీలో వున్నాడు గోపాలం పంతుల్ని పలకరించి, నమస్కారాలు చెప్పాక కేబినులోకి రమ్మని ఆహ్వానించాడు అప్పల్నాయుడు. మూలనున్న కుర్చీని ముందుకి లాగి, పాగా గుడ్డతో దులిపాక కూర్చోమని కళ్ళతోనే చెప్పాడు. పరిచయ వాతావరణంతోపాటు ఆప్యాయతకూడ కనబడ

గానే ఆనందంగా కుర్చీలో కూర్చున్నాడు గోపాలం పంతులు

ఏవో పొడి పొడి మాటల్లోనే వారిద్దరి సంభాషణా ప్రారంభమయినా పరస్పరం తొందర్లోనే గ్రహించుకున్నారు- ఇద్దరిలో మార్పు ఏదీ లేదని. అప్పల్నాయుడే ముందుగా లంకించుకున్నాడు-

''గోపాలంపంతులూ, సూసినావా ఎట్టా మారిపోతూ వున్నాయ్యో రోజులు, మన కళ్లెదుటే !''

ఆ మాటలో నిరుత్సాహం, బాధ, ఓ రకం అసహాయతా ధ్వనించాయి గాని అవి తనని ఉద్దేశించి అన్న మాటలు కావట్సుగా—

— ''అప్పల్నాయుడూ, ఇంట్లో అంతా కులాసాయేనా?'' అవి కుశలప్రశ్న వేసాడు గోపాలంపంతులు.

''ఆ సింహాద్రిరప్పన్న కటాచ్చాంవొల్లా, నీబోటోల్ల దయవొల్లా ఇంట్లో అంతా సేమంగానే వున్నాంగాని పంతులూ, యిక్కడే అంతా అరదంకాని అయ్యోమయంగా వుంది యవ్వారం'' అన్నాడు ఇద్దరూ మౌనంగా క్షణంపాటు చెరోవేపూ చూస్తూ ఉండి పోయారు. ఇంతలో తిరిగి అందుకున్నాడు అప్పల్నాయుడు ''సూడు యీ లీవరు యాండిల్సు సూడు యెప్పుడూ జిగజిగా మెరిసే యీ యాండిల్సు యెట్టా నల్లగై పోనాయో మవ్వేసూడు. ఆట్టి తుట్టం ఓరి పనీ కాదంట పోస్నేరా బాబుల్నారా నానే తుడుత్తానంటే యీ కొత్తోల్లు యెదిరిత్తారూ, బెదిరిత్తారూ. యీాట్టి తుట్టానికి యేరే మడిసిని యెయ్యాలంట. యీాలంతా పదుంకున్నోల్లులే పెద్ద మేత్రు యీాల్లు నెక్కలో మడిసేకాదు మరాల్లు యేడ్డాపీమకి రాసే కాగితాలకి లెక్కాడొక్కా! యెన్ని కాగితాలు రాత్తేనేం? పయోజనం సున్నే. కొత్తొచ్చురాడూ, యీాటి యేడుపు మొగాలూ పోవూ. యేటిసెయ్యాలి?'' ఒక్కగుక్కలో కడుపులోవున్న బాధనంతట్నీ కక్కేసాడు అప్పల్నాయుడు. లీవరు హేండిల్సు చూసాడు గోపాలం పంతులు వాటివేపు అలా చూస్తూనే అన్నాడు ''ఏదీ బ్రాసోడబ్బా?


హెయిర్ స్టయిల్ కిటుకు నం:4




బట్టతల ప్రారంభం కావడంతో, మీరు మీ వయసుకు మించి పెద్ద వారుగా కనబడుతున్నారా?



మీకు కావలసిందల్లా యువకులుగా కనిపించేట్టు చేసే స్టయిల్ అని బ్రిల్‌క్రీమ్ భావిస్తోంది.

ఈ హెయిర్ స్టయిల్‌తో మీరు నిజంగానే మీ ముఖం అనేక ఏండ్లు చిన్నగా కనబడేట్టు చేసుకోవచ్చును! మీ హెయిర్ డ్రెస్సర్‌కి ఈ ఫోటో చూపించండి వెనువెంటనే, మీ తమ్ముడిలా కనబడేటట్టు మార్చివేస్తారు. తల పక్క నుంచి ముందుకు దువ్వుకుని, పైన మృదువుగా పొడుగ్గా వదిలేట్టు చేస్తుంటారు కొద్దిపాటి బ్రిల్‌క్రీమ్‌తో మీ జుట్టు చెదిరిపోకుండా చూసుకోడం మరవకండి.

ఉచితం! హెయిర్ స్టయిల్ గురించి మరిన్ని కిటుకులు తెలుసుకునేందుకు ఈ క్రింది చిన్న పుస్తకం కోసం వ్రాయండి
"హౌ టు లుక్ స్మార్ట్ అండ్ ఫీల్ కాన్ఫిడెంట్"
దయచేసి ఈ క్రింది కూపను భర్తీచేసి, 50 పైసల స్టాంపులు జతపరిచి పోస్టు చేయండి దానితో బాటు ఏదో ఒక బ్రిల్‌క్రీమ్ సీసా మూతకు ఉండే కాగితం కూడా పంపాలి




దయచేసి పోస్టు ద్వారా అందేందుకు 6 వారాల వ్యవధి ఇవ్వండి.

టి.వి.వి., హెచ్ ఎమ్ ఎమ్ లిమిటెడ్, డిపార్టుమెంట్ O—4, 1 జయసింగ్ రోడ్, న్యూఢిల్లీ—110001 అన్న చిరునామాకు పోస్టు చేయండి


పేరు ______

______ చిరునామా ______

వయసు ______

______


ఈ బ్రిల్‌క్రీమ్ సీసా కొంటున్నప్పుడు
చేసు ______ బ్రాండ్ హెయిర్ డ్రెస్సింగ్‌ని ఉపయోగిస్తూ ఉండే వాడిని




OBM/5394/Tel.

బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్ రోజంతా హుందాగా కనబడేందుకు




## బిళ్ళలేని నల్లటోపీ

ఓ పాతజండా ముక్కకూడ అందుకో" అని "పాతజండా లెక్కడున్నాయ్ పంతులూ, కొత్తజండాలే కూరల సంచులుగ మారిపోతా వుంటే" అంటూ బ్రాసో డబ్బా అందించాడు. ఆ బ్రాసోను కొంచెం తన పంచ కుచ్చిళ్ళ మీద వంపి, దాంతో లీవరు హేండిల్సు తుడవటం ప్రారంభించాడు గోపాలం పంతులు, మెరిసే హేండిల్సు చూపి కొత్త కుర్రాళ్ళు ఉబ్బుకుక్కల్లాగా రెచ్చిపోతారన్న భయం వేసినా కాస్త బ్రాసోని పాగా గుడ్డకి పులిమి తానూ హేండిల్సు తుడవసాగాడు అప్పల్నాయుడు. అరగంటలో అన్నిహేండిల్సూ నిగనిగ మెరవసాగాయి ఆనందంతో మురిసి పోతూ మౌనంగా కాసేపు ఇద్దరూ వాటి వేపే చూసాక అప్పల్నాయుడు అన్నాడు "యెర్రిదొర్లు యెలి పోతే మన యవ్వారవంతా మూడుపువ్వులూ, ఆరుకాయలూ అవుద్దని సంబరపడిపోనాను పంతులూ గాని ఆల్లున్నప్పుడే మెరుగనిపిత్తావున్నారు మనోల్లు" ఉత్సాహం పిడుచుకుపోయిన నవ్వుతో అటు వంటి విషయాల మీద తనకొక నిశ్చిత అభిప్రాయం ఏర్పడకపోవడం వల్లనేమో జవాబుగా "మరి నేను వెళ్ళొస్తా అప్పల్నాయుడూ" అంటూ లేవబోతూ ఉంటే "ఆగు పంతులూ, అరిజంట్లు యేటున్నాయని! కసిన్ని 'చా' నీల్లు తాగి యెల్దాగాని" అని ఆప్యాయత ప్రదర్శించాడు గోపాలంపంతులూ కాదనలేక పోయాడు బ్రూక్‌బాండ్ పొట్లాంలోంచి కాస్త టీ గుండని కెటెలులోకి వంపి "ఉప్పుడే వచ్చేత్తా"అంటూ ఇనపమెట్లనిచ్చెన గబగబాదిగి, లైన్సు దాటుకుంటూ షంటింగు ఇంజన్లోంచి మరుగునీళ్ళు కెటిల్లో పట్టించు కొచ్చాడు. ఇద్దరూ 'చా' తాగక కేబిను మెట్లు దిగుతూ వెనక్కితిరిగి అపల్నాయుడితో ఏదో చెప్పాలనుకున్నాడు గోపాలంపంతులు. ఇంతలో తోపుడు ట్రాలీ మీద స్టేషనువేపు వెళ్ళున్న పి. డబ్ల్యూడి ఇనిస్పెక్టరు బెనర్జీ బాబూ ట్రాలీ ఆపి గోపాలం పంతుల్ని పలకరించాడు అప్పల్నాయుడికి చిన్న మంద హాసాన్ని మాత్రం చూపించి ట్రాలీ ఎక్కాడు గోపాలం పంతులు.

(ఇంకావుంది)

పెద్దకథ

# బిళ్ళలేని నల్లటోపీ

కన్నబాబు

మర్నాడు పాసింజరు బండి వెళ్ళిపోగానే గోపాలంపంతులు గొడుగు ప్లాట్‌ఫారాన్ని తుడిచి శుభ్రంచేసింది, చిన్న మెష్ను గదిని దూరం నుండే ఓసారి చూసి సంతోషపడ్డాడు. ప్లాట్ అంచున నిలబడి అటువక్క వెనకాముందూ అవుతున్న షంటింగు బండి వేపు చూపుని పోనిచ్చాడు. ఇంతలో ''చా తీసుకోపంతులూ'' అని టీ కుర్రాడు పక్కనుండి అనగానే ఇంకా బండివేపే చూస్తూ చెయ్యి జాచాడు గోపాలం పంతులు. చాచిన చేతికి కప్పు తగల్లేదు. టీ కుర్రాడి వేపు తిరిగాడు. ఒకచేత్తో కెటిలూ, మరోచేత్తో కప్పులబకెటూ పట్టుకున్న టీ కుర్రాడు గాభరాగా స్టాల్ వేపు వెళిపోతున్నాడు. ఎదురుగా స్టాల్ కిటికీలోంచి చూస్తున్నాడు వెంకయ్య టీ కుర్రాడి వేపూ, గోపాలంపంతులు వేపున్నూ. గోపాలంపంతులుకి ఇదేదీ బోధపడలేదు. కానీ టీ కుర్రాళ్ళందరికీ ఆ విషయం బాగా తెలుసు. వెంకయ్య అట్టేపేపు ఆ విధంగా చూసాడంటే వాళ్ళకూడ నేల కూలిపోవల్సిందే. వెంకయ్య రక్తం మరిగి కళ్ళలోంచి ఆవిర్లు వస్తాయి. ఆ చూపుతో ఎదుటి మనిషి గుండెకాయలోని నెత్తురు అక్కడికక్కడే గడ్డకట్టుకుపోతుంది.

పరధ్యానంగా రెండుమూడుసార్లు ప్లాట్‌ఫారం మీద పచారు చేసాక గోపాలం పంతులు దక్షిణ చివర స్టేషను పేరు రాసిన సిమెంటు బల్ల నీడలో నిలబడి డిస్టెంటు సిగ్నలు వేపు చూసాడు. ఉన్న ఆ కాస్తపాటి ఊపిరినీ ఆవిరిగా జారవిడుచుకుంటున్న భయంతో బిక్కచిక్కి పచ్చటి కాలవల్లాగా కనపడ్డాయి, ఎండ వేడికి ఉడికిపోతున్న రైలుపట్టాలు.

(గత సంచిక తరువాయి)

దగ్గర్లోనే ప్లాట్‌ఫారం కింద మొదటి రెండు లయిన్లకి మధ్యగా మూడున్నరకాళ్ళ కుక్క ఒకటి కుంటుకుంటూ స్టేషనుకి గస్తీ కాస్తున్నాది. బండి చక్రం కింద కాలు విరక్కొట్టుకున్న తప్పు తనదే అని సమాధాన పరుచుకున్నదేమో, కాలు తెగినా స్టేషనుమీద మోహాన్ని మాత్రం తెంపుకోలేకపోయిందా కుక్క. గోపాలం పంతులు వెనక్కి వచ్చి ప్రవేశద్వారానికి ఎదురుగా నిలబడి దృష్టిని మొక్కల మీదికి పోనిచ్చాడు గులాబిమొక్కలు — కాదు గులాబి మోళ్ళు — ముళ్ళనే కాస్తున్నాయి. క్రోటన్సు కిళ్ళి ఉమ్ముల బరువుతో తలెత్తి గోపాలంపంతుల్ని చూడలేకపోయాయి. పూలమొక్కలన్నీ గొడ్డుబోయి దీనంగా చూసాయి అతనివేపు. ఒక్క బోగిన్విల్లా మాత్రం ఆనందంగా చల్లటి పిల్లగాలి జల్లును కిరటి పువ్వుల్లోంచీ అతని మీదికి మృదువుగా విసిరింది. విచ్చేన వేసుకొని స్టేషను పెంకు మీదికి ఎక్కించి దుమ్ములకు దూరంగా ఉంచినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు. కళ్ళు మరీ పెద్దవి చేసుకొని బోగిన్విల్లా ఎరటి అందాన్ని రెప్పల్తోనే చప్పరించసాగాడు గోపాలం పంతులు. ఆనందంగా ఆ బోగిన్విల్లా కుండికి పక్కన టిక్కెట్టు కలక్టర్ గదికి ముందు క్రబెంచీ మీద ఖజ్జూరం చెట్టు నీడలో కూచొని ఎదురుగా షంటింగు బండివేపు చూసాడు.

షంటింగు బండి అడ్డురానప్పుడు లైన్లకి అవతలవేపున్న గుడ్సుషెడ్డూ, దానిగోడమీద పెద్ద అక్షరాలతో అక్కడ పొగతాగకూడదని ఇంగ్లీషులోనూ తెలుగులోనూ రాసిన హెచ్చరికా, అక్కడే బీడీలు కాలుస్తూ సామాన్లు బళ్ళకి ఎత్తుతున్న కళాసీలూ — యీ దృశ్యాల్ని చూస్తున్నాడు గోపాలం పంతులు ఇంతలో షంటింగు బండి మళ్ళీ ముందుకి వచ్చింది గుడ్సుషెడ్డు దృశ్యం మరుగున పడింది. మాసిపోయిన ఎరుపు రంగులో కొన్ని, వెలవెల బోతున్న నలుపు రంగులో కొన్నీ ఉన్నాయి షంటింగు బండి పెట్టెలు. అన్ని పెట్టెలకీ హోస్ పైపులు రెండు వేపులా వేలాడుతూ ఉన్నాయి. కప్లింగు గొలుసులు మాత్రం ప్రతి పెట్టెకీ ఒక్కవేపే వేలాడుతున్నాయి. బండి వెనకా ముందూ అవుతున్నప్పుడు వాటి ఊగులాట అందని ఈగల్ని వీపుమీంచి తోలుకోడానికి తోకల్ని ఎగరేస్తున్న గేదెల బాధను గుర్తు చేస్తున్నాయి. ఆ షంటింగు బండివేపే చూస్తూ, చేసేందుకు మరోపని లేకపోడం వల్ల, పెట్టెల నెంబర్లు ఒక్కటొక్కటీ మనసులో చదువుకుంటున్నాడు గోపాలం పంతులు — ఇ. ఐ. 68100, బి. ఎన్. 10094, ఇ బి. 17704, జి ఐ. పి. 118421, ఎమ్.ఎస్.ఎమ్. 10117 — యీ విధంగా వాటి నెంబర్లు చదువుకుంటూ నిలిచివున్న పెట్టెల వరసని విసురుకొస్తున్న పెట్టె 'ధన్సు'మని గుద్దినప్పుడు పెట్టెల వరస ఎన్ని అడుగులు ముందుకు తోసుకుపోయి ఉంటుందో, కొత్తగా వచ్చిన పెట్టె మళ్ళీ ఎన్ని గజాలు వెనక్కివెళ్ళి ఉంటుందో మనసులోనే అంచనాలు కట్టుకుంటున్నాడు. కొత్తగా వచ్చిన పెట్టెకి వరసపెట్టెల్లోని చివరిదాని కప్లింగు గొలుసు తగిలించి, షంటింగు బండి చివరిపెట్టె వెనక చక్రం

పైన వున్న పలచని ఇనప బద్దీమీద నిడం పాదం సగం మోపి, ఎడమ ఇనప గొండెం లాటిదాన్ని ఎడంచేత్తో పట్టుకున్నాడు పాయింట్సుమన్ వీరయ్య. కుడికాలు గాలిలో ఆడిస్తూ కుడిచేత్తో పచ్చజెండా ఊపగానే బండి మళ్ళీ వెనక్కి వెళ్ళింది. పాయింట్సు దాటగానే ఎర్రజెండా చూపించి, ఇంకా పడుస్తూనే ఉన్న బండిమీంచి దూకి, 'బారానెంబర్' అని జోరుగా అరిచాడు సౌతు కేబిను వేపు చూస్తూ. కేబిను జెమెదారులెన్ను మూర్చగానే పచ్చజెండా తిరిగి చూపించాడు వీరయ్య. ఇనప గొలుసుల బస్తాలను మోసుకుపోతున్నట్టు గణ గణ గణా చప్పుడు మోతతో ఇంజను షంటింగు బండీని మళ్ళీ ముందుకు తీసుకుపోయింది. ఆ పెట్టెల ముందు పిట్టలాగ కనబడుతున్న వీరయ్య సాహసం మనకి భయంగానూ, ఆశ్చర్యంగానూ వుండొచ్చుగాని గోపాలం పంతులుకి మాత్రం మహా ఆనందాన్ని ఇస్తున్నాది వరస పెట్టెల చివరి రెండుపట్టాలకి మధ్యగా నిలబడి విసురుకొస్తున్న పెట్టె వచ్చిరావడంతో దాని కొక్కానికి ఇవతల పెట్టె కపింగు గొలుసును వీరయ్య తగిలించినప్పుడు 'షబాష్' అని మెచ్చుకుంటున్నట్టు చిన్న ఆనందం ప్రదర్శించాడు గోపాలం పంతులు. భాషలేని శబ్దాలకీ, చూపులకీ అందని సాహస కార్యాలకీ అర్థం చెప్పేది అనుభవమే. ఇటువంటి విషయాల్లో కూడా ఏ వీరయ్యకూ తీసిపోని అనుభవం గల గోపాలంపంతులికి ఆ చప్పుళ్ళూ, దృశ్యాలూ మహదానందాన్ని కలిగిస్తున్నాయి. అంతటి ఆనందంలో మునిగితేలుతున్న గోపాలంపంతుల్ని టిక్కెట్టుకలెక్టరు కె.వి. రావుపలకరింపుమళ్ళీ మన ఒడ్డుకి తెచ్చింది. ''గోయింగ్ హోమా?'' అని చిరునవ్వుతో తిరిగి పలకరించాడు గోపాలంపంతులు, డ్యూటీ అయిపోయి ఇంటికే వెళ్ళిపోతున్నాడని తెలిసినా. ''గోయింగ్ హోమేనండీ'' అంటూ టి. సి. కె వి. రావు ఖాళీటిఫిన్ కారియరు ఆడించుకుంటూ గేటు మళ్ళాడు.

గోపాలం పంతులు శూన్యంగా గేటువేపే అలా కాస్సేపు చూసాక, కె. వి రావుకి రిలీవరు ఎవరో చూద్దామని టి. సి. ల గదికి వెళ్ళాడు. ''వాడ్డూ యూ వాంట్ ?'' కటువుగా వినిపించింది ఓ కొత్త గొంతు. 'కె. వి. రావుకి రిలీవరువా ?'' ఆప్యాయంగా అడిగాడు గోపాలంపంతులు. కె.వి. రావుకి రిలీవర్నో, వాడమ్మమొగుణ్నో మీకెందుకుసార్, మీపనేదో మీరు చూసుకోండి'' అతని వాలకం, మాట తీరూ ఇంకా ఉద్యోగ లక్షణాలకి అలవాటు పడలేదు. నోరు మెదపకుండ వెనక్కి వెళ్ళి మళ్ళీ ఆ బెంచీ మీదే కూల




బడ్డాడు గోపాలంపంతులు, నల్లటోపీని తీసి ఒళ్ళో పెట్టుకుంటూ.

మెయిలుబండి మరో గంటకి గాని రాదు. షంటింగు బండి ఎందుకో నిలబడిపోయింది, గుడ్సుషెడ్డుకి అడ్డంగా. ఆ షంటింగు బండి పెట్టెల నెంబర్లు చదివినవే మళ్ళీ చదివాడు గోపాలంపంతులు. అతికష్టం మీద ఓ పావుగంట గడిచింది. ఇక గొడుక్కి పనిచెప్తే బాగుంటుందనుకున్నాడు. అతని పని పూర్తి అయ్యేసరికి ప్రయాణీకుల రాక ప్రారంభమయింది. తరగతుల వారీగా తగినచోట్ల సామాన్లు దింపుకుంటున్నారు లైసెన్సు కూలీలు. ఎందుకో ఆ రోజు ఎడతెరిపిలేకుండ వచ్చేస్తున్నారు జనం. అంతమందిని ప్లాట్‌ఫారం మీద ఎప్పుడూ చూడలేదు గోపాలం పంతులు. అందులో కొందరు ప్రయాణీకులు కారన్న సంగతి అతనికీ తెలుసు అయినా అంతమంది జనం! ఇసకవేస్తే రాలనంత మంది జనం! ఇంకా వచ్చేస్తూనే ఉన్న జనం! గోపాలం పంతులు ఆశ్చర్యపోయాడు. ఇద్దరు పంచలూ, కళ్ళీలాల్చీలూ, జరీకండువాలూ, చేతుల్లో నల్లని తోలు సంచలూ వీళ్ళ సంఖ్యే యెక్కువ

మెయిలు బండికి లైను క్లియరు గంట మోగింది. జనం ఇంకా వచ్చేస్తునేవున్నారు. తోపులాటకి పిల్లల యేడ్పులు, వాళ్ళని ఎత్తుకొని ఓదారుస్తున్నారు తల్లులు. సామాన్లమీదే మొగాళ్ళ అతికారు మొగాళ్ళు. ఎందుకైనా మంచిదని చిన్నతరగతి వస్తువుల్ని చేతుల్లోకి తీసుకున్నారు తాతలూ అమ్మమ్మలూ. మెయిలు అవుట గంట మోగింది. ఎక్కడెక్కడో తచ్చాడుతున్న లైసెన్సు కూలీలు అరిగిన చుట్టలూ, బీడీలూ చెవులకి తగిలించి సామాన్ల దగ్గరికి చేరుకొనే







## బిళ్ళ లేని నల్లటోపీ

లోగా బండి సైటు గంట మోగిపోయింది. ఇంతలో రానేవచ్చేసింది పులిబొబ్బ వేసుకుంటూ మెయిలుబండి. రైలు టైముకే వచ్చింది - జేబులోంచి వాచీ తీసి నిర్ధారణ చేసుకున్నాడు గోపాలంపంతులు, ఆనందంగా. ప్రయాణీకులు కూలివాళ్ళ వెనక అడుగులు జోరుగా వేస్తున్నారు - స్థలం వున్న పెట్టెలు వెదుక్కుంటూ. దిగవలసిన ప్రయాణీకులు దిగిపోయారు. వెళ్ళవలసిన వాళ్ళు ఎలాగో మొత్తంమీద బండిలో సర్దుకుపోయారు. అయినా ప్లాట్‌ఫారం జనాభాలో చెప్పుకోతగ్గ మార్పు కనిపించలేదు. మార్పల్లా ఒక్కటే - జనం అంతా అదిగో ఆ ఫస్టు క్లాసు వెయిటింగు రూము వేపే తోసుకుపోతున్నారు. గదిలోపలికి వెళ్ళడానికి తోపులాట గోపాలం పంతులుకి యీ గోల అస్సలు నచ్చలేదు. చికాకుపడ్డాడు. చివరికి చీదరించుకున్నాడు గొడుగు ఆడించుకుంటూ బండి ఆ చివరి నుండి యీ చివర వరకూ ఓ చెక్కరు కొట్టాడు "హలో, పాల్" అన్నాడు డ్రైవరు "హౌవ్‌యూ?" అడిగాడు గోపాలం పంతులు. "హలో, హారీ" పలకరించాడు గోపాలంపంతులు - ఉమ్మచుట్టిన పచ్చజెండా ఓ చేత్తో పట్టుకొని మరోచేత్తో నిగనిగ మెరిసిపోతున్న విసిలు పట్టుకున్న గార్డు మద్దేశించి. "హలో, పాల్. నైస్టు సీయూ విగెయిన్" అన్నాడు గార్డు.

టైంటేబిలు పుస్తకం ప్రకారం మెయిలు బండి పదినిమిషాలే ఆగుతుంది మా వూళ్ళో. ఇక ఏ క్షణాన్నయినా బండి కదలొచ్చు. సిగ్నలు కూడ వాలింది. గోపాలంపంతులూ గార్డూ ఇంగ్లీషులో పాతరోజులు ముచ్చటించుకుంటున్నారు. ఉండుండి ఆశగా గార్డు సొతు కేబిను వేపు చూస్తున్నాడు, గంట కొట్టడమే తరువాయి, బండి కదిలిపోతుంది. కాని గంట మాత్రం వించేతో ఇంకా మోగలేదు. పదినిమిషాల పైన మరో అయిదు నిమిషాలు గడిచాయి — జేబులోంచి వాచీ తీసి చూసుకున్నాడు గోపాలంపంతులు. "ఐ విల్ ఫయిండవుట్" అంటూ గబగబా చిన్నమేష్టు గదికి దారి తీసాడు. ఈ ఆలస్యానికి తాను ఏ మాత్రమూ బాధ్యుడు కాదన్నట్టుగా ద్వారానికి మధ్యగా నిలబడి, చిన్నగా నవ్వుతూ అన్నాడు చిన్న



# చేతివృత్తుల వారికి చేయూత

శ్రీమతి ఇందిరాగాంధి
ప్రధానమంత్రి



శ్రీ టి. అంజయ్య
ముఖ్యమంత్రి

★ ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే బిద్రి వస్తువులు, నిర్మల్ పెయింట్సు కొండపల్లి బొమ్మలు, కలంకారి, క్రెచేట్ లేసులు, ఇత్తడి వస్తువులు, అత్తరులు, రాళ్ళు పొదిగిన గాజులు వంటి చేతి వృత్తుల ఉత్పత్తులకు ఒక ప్రత్యేక స్థానమున్నది.

★ ఈ చేతి వృత్తులపై ఆధారపడి సుమారు 65,000 మంది జీవిస్తున్నారు. రాష్ట్రంలో చేతి వృత్తులను ప్రోత్సహించేందుకోసం రూ. 2 కోట్ల పెట్టుబడితో చేతి వృత్తుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. చేతి వృత్తులు అభివృద్ధి పరిచేందుకు అవసరమయ్యే శిక్షణ, పరిశోధన, డిజైనింగు మార్కెట్ సౌకర్యాలు వంటి అవసరాలు తీర్చేందుకు ఈ సంస్థ దోహదకారిగా ఉన్నది.

★ రాష్ట్రంలో చేతి వృత్తులపై ఆధారపడి జీవించే వారి ప్రయోజనంకోసం బృహత్తర కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ప్రతి పంచాయతీ సమితిలోనూ చేతి వృత్తుల సముదాయాన్ని ఏర్పాటు చేస్తారు. వీరి శిక్షణ, వస్తువుల తయారీ అవసరాలను ఈ సముదాయాలు తీరుస్తాయి. వీటితోపాటు, గ్రామీణ చేతి వృత్తుల వారికి నివాసంగాను, కార్యస్థానాలుగాను ఉండే భవనాలను ఎంపిక చేసిన గ్రామాలలో నిర్మిస్తారు. తగిన యంత్ర సౌకర్యాలతో సామూహిక సౌకర్య కేంద్రాలు ఏర్పరచి, వీరికి ఆధునిక పరికరాలు సమకూరుస్తారు.

★ చేతి వృత్తుల వారికోసం ప్రత్యేకంగా ప్రతి జిల్లాకు కనీసం ఒక చిన్న పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తారు.

★ పీచుతో వస్తువులు తయారు చేయడంలో సుమారు 800 మందికి శిక్షణ ఇస్తారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం జిల్లాలలో 21 సహకార సంఘాలు ఇందుకోసం ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో పీచుతో రూ. 470 లక్షల విలువచేసే వస్తువులు తయారవుతాయని అంచనా.

★ రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం రూ. 5532 లక్షల పెట్టుబడితో 37,301 చేతి వృత్తుల యూనిట్లు 71,293 మంది వ్యక్తులకు ఉపాధి కల్పిస్తున్నాయి.

★ గత రెండు దశాబ్దాలుగా ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి 60,000 మందికి పైగా గ్రామీణ చేతి వృత్తుల వారికి సహాయం అందజేసింది. గ్రామాల దత్తత పథకం క్రింద ఈ సంస్థ 149 గ్రామాలను దత్తత తీసుకుని, బ్యాంకులు ఇచ్చిన మొత్తంతోసహా రూ. 34 లక్షల మొత్తాన్ని 3160 మంది చేతివృత్తుల వారికి సహాయం అందజేసింది.

★ సబ్బులు, ఫేము, తోళ్ళ పీచు మొదలైన వాటితో వస్తువులు తయారు చేయడం ద్వారా 300 యూనిట్లలో 2,400 మందికి ఉపాధి కల్పించాలని తలపెట్టారు.

చేతి వృత్తులు, గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి పరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేయూత నిస్తున్నది.

Advt - No. 54

సమాచార పౌర సంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితము, హైదరాబాదు. DIPR No. 52428/Advt-1/C3/81

మేష్ను; "రోజులు మారాయి సార్". పెద్ద మేష్ను గదిలోకి వెళ్ళాడు గోపాలంపంతులు. గదిలో ఎవరూ లేరు. ప్లాట్‌ఫారంమీద అతని అయిపు అసలే లేదు. ఇంజను దగ్గరికి వెళ్లి "వాటీస్ది ప్రోబ్లమ్, జాన్?" ప్రశ్నించాడు డ్రైవర్ని "నతింగ్. ది బడీ బ్రెయిన్ వాంట్స్ ఫర్ సమ్ ఎగ్స్. సో ఐ సెంట్ ది బ్లడీ ఖలాసీ టు గెట్ సమ్ ముర్గీకా అండా, పాల్" అన్నాడు డ్రైవరు. ఏమిటీ! కోడిగుడ్లకోసం మెయిలు బండి ఆగిపోయిందా! గుడ్లు పెద్దవిచేసి ప్రశ్నార్థంగా చూశాడు గోపాలం పంతులు. "నో, పాల్. ఐ న్యూ ది బ్లడీ బ్రెయిన్ వోంట్ స్టార్ట్ అన్ లెస్.



సో ఐ సెంట్ ది బ్లడీ ఖలాసి ఫర్ ది బ్లడీ అండా'' అన్నాడు, బండి ఆలస్యానికి తానూ అనుభవిస్తున్న చిరాకును ప్రదర్శిస్తూ. ఇంతలో బుల్లెడు కోడిగుడ్ల పెట్టుకొచ్చాడు ఖలాసి. ఇహ బండి బయల్దేరుతుందని ఆశించాడు గోపాలంపంతులు. లేదు. బండి బయల్దేరలేదు. గంట ఇంకా మోగలేదు. జేబులోంచి వాచీ మళ్ళీ తీసి చూసాడు. లేటు పావుగంట వరకూ ఎదిగింది. నల్లటోపీ తీసి బట్టతలమీద చెమటని పంచతో తుడుచుకుంటూ గార్డు దగ్గరికి పరుగులు తీసాడు. అప్పుడే అటు సౌతు కేబిను వేపునుండి ఉరకలు తీస్తూ వచ్చిన మీరయ్య కోడిగుడ్ల బుట్ట గార్డుకి అందించాడు. డ్రైవరుకీ, గార్డుకీ కోడి గుడ్లు కావాలని మెయిలుబండి ఆగిపోవాలా! చురచురా చూసాడు. మరైతే ఇంకా బయల్దేరదేం బండి? "వై డోంట్యూ బ్లో ది బ్లడి విసిల్ ? లుకెట్ మై వాచ్" జేబులోని వాచీని చూపిస్తూ గర్జించాడు గోపాలం పంతులు. "ఐ కాంట్, అన్‌టిల్ దట్ బ్లడి జెమెదార్ రింగ్స్ ది బ్లడి బెల్" అన్నాడు గార్డు, తెల్లటి జేబురుమాలుతో ఖిరబారిన ముక్కును తుడుచుకుంటూ. గడ్డిపోచవంటి ఆఖరు ఆయుధాన్ని కూడా ప్రయోగించేసిన గోపాలంపంతులుకి ఇప్పుడేం చెయ్యాలో తోచక వాచీ మీదే చూపును తాపేడు. ఆ చివరనుండి నల్ల టోపీతో డ్రైవరు ఇంజన్లోంచి వంగి గార్డు వేపు చూస్తున్నాడు. గార్డు జనంవేపూ, ఆ ఫస్టు క్లాసు వెయిటింగు రూము వేపూ చూస్తున్నాడు. గోపాలం పంతులు కళ్ళు వాచీ సెకండ్ల ముల్లును వెంటాడుతున్నాయి. లేటు అరగంటకి పెరిగింది. ఇంతలో లావుపాటి బొజ్జా, తాటిబెంక తలకాయమీద బోర్లించిన కాగితం పడవలాటి దాన్నేదో పెట్టుకున్న కాయాన్నొక దానిని వెదురు బొంగుల్లాటి కాళ్ళు రెండు ఒగరుస్తూ మోసుకొచ్చి ఫస్టుక్లాసు పెట్టె ఎక్కించాయి "జిందాబాద్, జిందాబాద్, జై, జై" అరుపుల బృందగానంతో. ఆ అరుపులకి ప్లాట్‌ఫారం దద్దరిల్లిపోయింది. తక్షణం గంట మోగిపోయింది. గార్డు విసిలు ఊదుకుపోయింది పచ్చజెండా రెపరెపలాడిపోయింది. బకాసురుడెవడో బలంగా వెనకనుండి ఒక్క తాపు తన్నినట్టు మ్రోమని కేకవేసి ఆవిర్లు కక్కుకుంటూ పరుగులు తీసింది బండి. ఈ హడావుడికి గోపాలం పంతులు కాలమానం తిరిగి వర్తమానంలోకి వచ్చింది

బండి వెళ్ళిపోయినా వందలకొద్దీ జనం గుంపులు గుంపులుగా ప్లాట్‌ఫారం మీదే ఇంకా తచ్చాడుతున్నారు. నవ్వుకుంటున్న వాళ్ళూ, గంభీరంగా ఉన్నవాళ్ళూ, కంటతడి పెట్టిన వాళ్ళూ, వాళ్ళని చూసి నవ్వుకుంటున్నవాళ్ళూ, కేవలం గోళ్ళు గిల్లుకుంటున్నవాళ్ళూ— యీవిధంగా ఉన్నారు జనం. వీళ్ళంతా పోతేనేగాని ప్లాట్‌ఫారం తుడవటం జరగదు. అప్పుడుగాని ఇంటికి పోడు గోపాలం పంతులు.

సాయంత్రం ఏడు దాటింది జనమంతా బయటికి వెళ్ళేసరికి. గోపాలంపంతులూ, గొడుగూ గబగబా తమపని ముగించుకున్నారు. అతను గేటు దాటుతూ వుంటే పలవరించాడు జగన్నాథ మహాపాత్రో— "కాగితం ముక్కుచ్చుకోడానికిక్కూడ సావకాశం నేకపోనాది మినిట్టరు బాబుకి. తెల్లోల్లెల్లిపోతే రావరాజ్యం వత్తదన్నారు. ఇది రాబందుల రాజ్జం నాగుందేగాని..."


"ఏంవిటోయ్ పాత్రుడూ, వీలో నువ్వే మాట్లాడేసుకుంటున్నావ్ ?" అడిగాడు గోపాలంపంతులు.

"మినిట్టరుబాబుని సూడ్డానికొచ్చినావేటి నువ్వుకూడానూ, గోపాలంపంతులూ ?"

"మినిస్టరా !"

"నీకు తెల్దేటి ? మర్నేకపోతే వుత్తపున్నానికే ఆపేసినారనుకున్నవేటి, మెయిలు బండిని? యింపార్టెంటు నాయకోల్లు మన కట్టాసూకాలు యినరంగా సెప్తాలంటే పనిదిమిపి లేటి సాలుద్ది! గాని, గోపాలంపంతులూ, మన కట్టాసూకాలంటే ఆ నాయకోల్లగోరికట్టాసుకాలే సుమీ! ఆ సంగతి యిప్పుడు అరదవయింది నాకు, బాగానే అరదవయిందిలే. యింతకూ రోజులు మారిపోనై పంతులూ" అంటూ చేతిలో కాగితాన్ని చించిపారేసి, పాత మర్రిచెట్టు వేపు తిరిగి వాళ్ళ గ్రామం దారి పట్టాడు జగన్నాథ మహాపాత్రో.

అడపాతడపా వింటున్నా ఇంతవరకూ చెవిని పట్టని యీ "రోజులు మారాయి" ప్రయోగం ఇప్పుడు బ్రహ్మాస్త్రంలాగా పని చేసింది గోపాలంపంతులు మీద. ఆ పదాలనే నెమరువేసుకుంటూ బరువుగా ఇంటిముఖం పట్టాడు. దార్లో ఎక్కడా ఆగకపోయినా ఇల్లు చేరుకునేసరికి మామూల్మాలు తొమ్మిదిన్నరా అయింది. దారి పొడుగునా అడుగుల కన్న బరువుగా గుండెకాయ లయ కొట్టింది. అంతకన్న మరీ బరువుగా, జోరుగా "రోజులు మారాయి" ప్రయోగం సుడులు తిప్పింది. కాని అసలుబాధ మెయిలు బండి అరగంట ఆగిపోయినందుకే. గార్డెన్ రీచ్‌లో వాళ్ళు ఏమంటూరో! అన్నా అనకపోయినా బండి అరగంటఆగిపోవడమేటి? తన ముప్ఫైయ్యేళ్ళ రైల్వే జీవితంలో ఇటువంటిది ఎప్పుడైనా జరిగిందా! అతగాడు మినిస్టరే అవ్వొచ్చు, అంతకన్న పెద్దదొరే అవ్వొచ్చు. ఆ పాటి దొరలు పూర్వం రాలేదా! వాళ్ళకోసం మెయిలు బండి అరగంట, కాదు అయిదు నిమిషాలైనా ఆగిపోయిందా? ప్రయాణీకులకి



### వనితలకు మనవి

కొత్త రకం వంటలు
క్లుప్తంగా రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలవుతుంది —సం.


వెలువడినవి!
తెలుగు పాఠకులకు
నవరత్న బుక్ సెంటర్
వారు సమర్పిస్తున్న
వర్తమాన రచయిత్రుల నవలలు

ఎస్. భారతీదేవి రచనలు
సంసారవీణ 12·00
సగటు మనుషులు 10·00
ఇది ప్రేమ రహస్యం 12·00
అనురాగ తోరణం 13·00
తపస్విని 10·00
[illegible] 12·00

ఎస్. ఝాన్సీరాణి రచనలు
[illegible] 10·50
[illegible] 10·50
[illegible] 10·00
అద్దాల పంజరం 12·00
[illegible] 12·00
విముక్తి! 12·00

కె. భానుమతి రచనలు
[illegible] 25·00
కడలి అలలు 15·00

[illegible] రచన
[illegible] 20·00

డి. భరత్ కుమార్ రచనలు
[illegible] 11·00
మహా రచయిత్రి 17·00

మీకు దగ్గరలో వున్న పుస్తకాల షాపులలో అడగండి!
లేదా మాకు వ్రాయండి.
నవరత్న బుక్ సెంటర్
ఏలూరు రోడ్
విజయవాడ-520002.


## బిళ్లలేని నల్లటోపీ

ఇబ్బంది కలిగిందా! రోజులు మారడం అంటే ఇదా? ఈ మాటలకి అర్థం పర్థం లేదనుకున్నాడు. అయితే మార్పు ఏదో వచ్చిందని మాత్రం అనుమానం లేకుండా తెలుసుకున్నాడు, గోపాలంపంతులు ఆ రోజు కాని ఆ మార్పుకీ రోజులకి ఉన్న సంబంధం ఏమిటో — అది మాత్రం బోధపడలేదు. "రోజులు మారవ్, ఇంకేదో, ఎక్కడో మారి వుంటుంది" అని అనుకున్నాడు. అవును. ఒకేరోజా రోజా వుంటుందా? రోజులన్నీ ఒక్కలాగు వుంటాయా? అవి మారుతూనే వుంటాయి. అందులో విశేషమేవుందని! సూర్యుడు పశ్చిమాన్న ఉదయిస్తే అది మార్పు అలాటిదేదీ జరగలేదే మరి. ఛ, ఛ "రోజులు మారాయి." అన్న మాటలకి అర్థంలేదు అర్థం లేదనే నిశ్చయించుకున్నాడు గోపాలంపంతులు.

రాత్రి భోజనం చేస్తూ భార్యతో అన్నాడు బాధగా—

"మెయిలు అనవసరంగా అరగంట ఆగిపోయింది ఇవాళ."

"పోనిలెద్దురూ, మనకెందుకూ?"

"అదిగో, ఆ "మనకెందుకూ" అన్న మాటే నాకు కిట్టదు. మనక్కాకపోతే మరెవరికి కావాలంటావ్?" బాధకి కోపం చెయ్యకలిపి మొగాన్ని కందగడ్డలాగా మార్చింది.

భార్య మరి మాట్లాడలేదు.

మజ్జిగ అన్నం తింటూ మళ్ళీ అన్నాడు:

"మెయిలూ, అరగంట ఆగిపోయిందే."

భర్తను సముదాయపరుద్దామనే అంది పాపం అమాయకంగా:

"పూర్వంలాగా కాదండీ ఇప్పుడు, రోజులు మారాయి"

దాంతో గోపాలంపంతులు బుర్రలో కందిరీగల దండు రెచ్చిపోయింది. తట్టుకోలేకపోతున్నాడు తమాయించుకోడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు పాపం! నోరు మెదపకుండ, అరిచేతిని వెండికంచం అంచుకు అదేపనిగా రాస్తూ శూన్యంగా చూస్తున్నాడు, అతని బాధ అర్థమయింది భార్యకి. తానూ బాధపడింది. మనసు మారుస్తేనేగాని లాభం లేదనుకుంది. అదృష్టవశాత్తూ సమయానికే గుర్తొచ్చింది—

### మరమనుషుల సేవ!

ఇంతవరకు వివిధ పారిశ్రామిక రంగాలలో సహాయకారులుగా వుంటున్న మరమనుషులు మానవకోటికి సేవచేసే రోజులు త్వరలోనే రానున్నాయి. ప్రొద్దున్నే, అలారం గడియారానికి బదులు, చెప్పిన వేళకి స్నేహపూర్వకంగా నిద్ర లేపే మరమనుషులను పశ్చిమ జర్మనీలో తయారుచేస్తున్నారు. స్నానానికి వేడినీళ్ళు కావాలనుకుంటే, షవర్ దగ్గరకెళ్ళి "షవర్ - 35డిగ్రీలు" అని ఆజ్ఞాపిస్తే, నిముషాలలో కోరిన వేడిగల వేడినీరు సిద్ధం చేయగల మరమనుషులు కూడా భవిష్యత్తులో రానున్నారు. స్టెనోగ్రాఫరు అవసరం లేకుండా డిక్టేషను తీసుకుని, చెప్పిన దానిని టైపు చేసి యివ్వగల, టైపు మిషన్లు కూడా తయారవుతున్నాయి.

"ఏమండీ! నాళంవారి సత్రంలో హరికథ వుందట, వెళ్దామండీ?" అడిగింది కోమలంగా.

"హరికథ వుందా? అయితే పద, వెళ్దాం" అన్నాడు, కంచంలో చెయ్యి కడుక్కుంటూ.

దంపతులు సత్రానికి చేరుకునేసరికి కథ మొదలయిపోయింది. మిగిలిన కథ సాంతం విన్నారు. మంగళం పాడగానే హారతి కళ్ళకు అద్దుకుని, పళ్ళెంలో చెరో అణా వేసారు.

దాసుగారుండే కొత్తగ్రహారానికి గోపాలంపంతులు వాళ్ళ వీధి గుండానే వెళ్ళాలి. దంపతులకి దాసుగారు పాత పరిచయస్థుడే అవడం వల్ల ముగ్గురూ కలిసి తిరిగి వస్తున్నారు. వెంకటేశ్వరస్వామివారి ఆలయందాటి పట్టుశాలివీధికీ పక్కగా గుండాలవారి వీధిలోకి మలుపు తిరిగారు— ఏవో మామూళ్ళు కబుర్లే చెప్పుకుంటూ. కాని గోపాలంపంతులు బుర్రలో మెయిలుబండి లేటు విషయం ఇంకా కొట్టుకుంటూనే వుంది ఆ సంగతి దాసుగారితో చెప్పాడు విన్న వెంటనే దాసుగారి పాదాలు రోడ్డుమీద అతుక్కుపోయాయి. చిన్నగా నవ్వేడు గోపాలంపంతులు వేపు చూస్తూ. దాసుగారి నవ్వుకి గోపాలంపంతులకీ నవ్వు వచ్చింది. ఇద్దరూ నవ్వుకున్నారు ఒకరివేపు ఒకరు చూసుకుంటూ. అంతసేపటికి భర్త మొగం మీదికి తిరిగినవ్వు

వచ్చినందుకు గోపాలంపంతులు భార్యా పైట అడ్డంగా పెట్టుకొని ఆనందంగా నవ్వుకుంది. గాని దాసుగారి నవ్వు అంతలోనే అదోలా మారిపోయింది అదేదో వెటకారపు నవ్వో వికారపు నవ్వో అనిపించింది. ఆ నవ్వును ఆపుకుంటూ అన్నాడు దాసుగారు :

"ఇది విను, గోపాలం, నీకే తెలుస్తుంది కొత్తనీటి ప్రభావం. ఆ మధ్య గోదావరి జిల్లాలో ఏం జరిగిందో విను ఏమ్మెల్యే అట, వివరోత్సాడని నన్ను వేళకి కథ మొదలెట్టనివ్వలేదు ఆ పెద్దమనిషి తీరు బాటుగా వచ్చేసరికి గంట లేటయింది. అంత సేపూ ముళ్ళమీదే కూచున్నాననుకో. కాని చెప్పకేం, అతగాడు వచ్చాక పట్టలేనంత ఆనందం పుట్టుకొచ్చింది. కూడా ఓ వంద మందిని వెంట తీసుకొచ్చాడు. ఆగడం మంచిదే అయిందని సంబరపడి పోయాను. మంగళహారతి పళ్ళెం నా కళ్ళముందే గెంతు లేపింది. ఆ రాత్రి ఎంత బాగా చెప్పాననుకున్నావ్ కథ! నారాయణదాసునే అయిపోయాననుకో తన్మయత్వంలో ఆ రాగాలేమిటి, ఆ సంగతులేమిటి. ఆ నృత్యం ఏమిటి! ఫస్టుక్లాసైన పిట్టకథలు అప్పటికప్పుడు పుట్టుకొచ్చాయయ్యా ఏ నవ్వేరు జనం! విరగబడి నవ్వేరంటే నమ్ము అతగాడూ నవ్వు ఆపుకోలేకపోయాడు- ఓ కన్ను ఆ ఏమ్మెల్యేగారి మీద నిగా పెట్టే వుంచా. కాని ఏం లాభం? మంగళహారతికి పది నిమిషాలు ముందుగా ఆ పెద్దమనిషి లేచి, ఉత్తుత్తి నమస్కారాలే పారేసి చక్కాపోయాడు. అతగాడి బృందంతో పాటు మరో యేభైమంది మన రెగ్యులర్సు కూడ పోలోమంటూ అతగాడి వెనకపడ్డారు. మంగళం పాడే వేళకి ఓ పాతికమంది అర్ధణా భక్తులు మాత్రం మిగిలారు. అంచేత యీ రోజుల్లో రైలు బళ్ళు అరగంట లేటుగా వచ్చినా, గంట ఆగిపోయినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదంటా. నువ్వే చెప్పు గోపాలం. కథకి వచ్చిన పెద్దలు మంగళహారతి వరకూ ఆగి, ప్రసాదం తీసుకోకుండా ఏప్పుడైనా వెళ్ళారా? ఇంతకూ నే చెప్పేదేమిటంటే రోజులు మారిపోయాయని రోజులు మారాయి గోపాలంపంతులూ! రోజులు మారాయి."

తన అనుభవాన్ని కథలా రక్తిగా చెప్పినా అనుకోకుండానే గోపాలంపంతులు బుర్రలోని కందిరీగలపట్టుకి పొగ పెట్టాడు దాసుగారు. పీడకలకి పేరంటం బొట్టు పెట్టాడు. గోపాలం పంతులు మెదడు కందిరీగల కాట్లతో పచ్చి పుండు అయిపోయింది.

రాత్రంతా పలవరింతలే గోపాలంపంతులు— "మెయిలు అరగంట ఆగిపోయింది, రోజులు మారాయి" ఇవే పలవరింతలు. ఒకటే పలవరింతలు. తెల్లారేసరికి జ్వరంతో ఒళ్ళు కాలిపోతూ వుంది. డాక్టరుకు కబురు చేయించింది భార్య. తమ్ముడు మంచం పక్కనే పాతుకుపోయి అయోమయంగా చూస్తున్నాడు రామయ్య పంతులు. తోటికోడళ్ళిద్దరి కళ్ళూ చెమ్మగిల్లాయి. డాక్టరు పరీక్ష చేసి ఇంజక్షను ఇచ్చాడు. రోగిలో మార్పు వివరాలు పదిగంటలకి కబురు పంపమని చెప్పి వెళ్ళిపోయాడు డాక్టరు.

పదిగంటలకి రోగి పరిస్థితిలో పిసరంతైనా మార్పురాలేదు. డాక్టరు మళ్ళీ వచ్చాడు. మరో ఇంజక్షను ఇచ్చాక "ఎలాగుంది గోపాలం పంతులూ ?" అంటూ నుదిటి మీద చెయ్యి వేసాడు. "మెయిలు అరగంట ఆగిపోయింది" అని జవాబు వచ్చింది. రామయ్య పంతుల్ని పక్కగా తీసుకెళ్ళి, వెంటనే బయల్దేరిరమ్మని గోపాలంపంతులు పిల్లలకి టెలిగ్రాములు పంపించమని చెప్పి జట్కా ఎక్కి వెళ్ళిపోయాడు డాక్టరు.

సాయంత్రం అయిదుగంటలకి జ్వరంకాస్త తగ్గుముఖం పట్టింది. చిరు చెమటలు కూడ పోసాయి, చిన్న నిద్రా పట్టింది గోపాలం పంతులుకి. కళ్ళు తెరిచేసరికి ఆరుగంట లయింది. ఎదురుగా డాక్టరు నిలబడి ఉన్నాడు.

"మరి ఫరవాలేదు గోపాలంపంతులూ, గండం దాటేసావు" అన్నాడు డాక్టరు.

"మెయిలుకి లైను క్లియరు అయిందా ?" అడిగాడు గోపాలంపంతులు.

"అయింది" అన్నట్లుగా తల ఊపాడు డాక్టరు.

'నిన్న జరిగిన పొరపాటు ఛస్తే మళ్ళీ జరగనిస్తానా!" అంటూ ఉద్రేకంగా లేచి,

"ఏమే, నా గొడుగు అందుకో" ఆదేశించాడు భార్యని.


"ఫరవాలేదు గోపాలం పంతులూ, ఆ విషయం నేను చూసుకుంటాముగా. మీరింకా కాస్సేపు రెస్టు తీసుకోవాలి మరి" అన్నాడు డాక్టరు

"వీలేదు. నేనే వెళ్ళి తీరాలి. పని మీద పరమ నిర్లక్ష్యం యీ కొత్తవాళ్ళకి" అంటూ తిరిగి లేవబోయాడు. బలవంతం మీద మళ్ళీ పడుకోబెట్టి,

"మరు రెస్టు తీసుకోవాలి గోపాలం పంతులూ. మెయిలు బండి విషయం నేను స్వయంగా చూస్తానన్నాగా! ఇదిగో, ఇప్పుడే వెళ్తున్నాను స్టేషనుకి" అని చెప్పి "ఎలాగైనా సరే యీ బిళ్ళలు రెండూ అతనిచేత మింగించండి, కాస్త నిద్దర పట్టొచ్చు" అని రెండు మాత్రలు రామయ్య పంతులికి ఇచ్చి గడప దాటాడు డాక్టరు.

ఆ బిళ్ళల ఫలితంగా ఓ అరగంటసేపు మెదలకుండ పడుకున్నాడు గోపాలంపంతులు. తెలివి వస్తూనే లంకించుకున్నాడు :

"అదిగో, సిగ్నలు వాలిపోయింది. డ్రైవరూ, గార్డూ వంగి వంగి ఒకరివేపు ఒకరూ చూసుకుంటున్నారు, ఇంకా గంట



దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివారికి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)


మన్నికకు ప్రసిద్ధిచెందినవి.

అశోకా పెన్స్ & బాల్ పెన్నులు

REGD. No. 143664

అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారుచేయబడుచున్నవి.


అశోకాపెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)




SHREE BAIDYANATH AYURVED BHAWAN LTD. CALCUTTA

బైద్యనాథ్ చ్యవన్‌ప్రాశ్ స్పెషల్

- శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా చేయును.
- శరీరమునకు శక్తిని ప్రసాదించి రోగ క్షమతను కలుగచేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
- దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
- పాండు, మరియు కాల్షియం తగ్గుదలలో అత్యంత ప్రయోజనకారిగా నుండును.
- సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.




కుటుంబాని కంతటికీ ఉత్తమమైన ఆయుర్వేద టానిక్

INTERMARK/CHS/13T


# బిళ్లలేని నల్లటోపీ

కొట్టడేం జెమెదారు వెధవ? ఏంవే, ఆ బండా అందుకో నా విసిల ఏదీ?''

అంటూ గభీమని లేచి, చిలక్కొయ్యకి తగిలించివున్న ఆ బిళ్ళ లేని చిన్న మెష్ము నల్లటోపీ నెత్తిన పెట్టుకొని, సరాసరి వంటింట్లోకి దౌడ తీసాడు గోడఅలమారాలో ఉన్న ఇత్తడి పళ్ళాన్ని తీసి, గరిటతో ''ఠంగ్, ఠంగ్; ఠంగ్, ఠంగ్; ఠంగ్ ఠంగ్'' అని రెండేసి గంటలు మూడుసారు కొటి,

''గంట కొట్టాసాను ఇంద్రుడొచ్చినా ఇక మెయిలు ఆగడానికి వీల్లేదు'' అనేసి మంచంమీద వాలిపోయాడు. ఇంకా దిండుకి తల తాకిందో లేదో,

''అరె, మర్చిపోయాను'' అంటూ నిటారుగా నిలబడి, టోపీ సద్దుకొని, ఎడంచేతి బొటనవేలూ, చూపుడు వేలూ పెదాలకి చేర్చి, బూరెల్లాగా పొంగించిన బుగ్గల్లోని గాలిని 'ఊఫ్'' మంటూ వూది కుడిచెయ్యి గాల్లో ఆడించాడు

''విసిలు ఊదేసాను. జెండా కూడ చూపించేసాను హరిహరాదులు అడ్డుపడినా బండి మరి ఆగదు.''

అని ధీమాగా అనేసి మంచం మీద పరుచుకు పోయాడు, నల్లటోపీని పొట్టమీద నెమ్మదిగా బోర్లిస్తూ. బండి బయలుదేరి పోయిందన్న ఆనందంతో చిన్నగా నవ్వుతూ భార్యవేపే చూపును నిలిపాడు గోపాలం పంతులు.

తెల్లారేసరికి ఇంటినిండా జనం. ఇంటి బయట జనానికి లెక్కలేదు. మెయిలు బండి వెళ్లిపోయిన తర్వాత తిరుగు ముఖం పట్టిన జనంలాగే – నవ్వుకుంటున్నవాళ్ళూ, గంభీరంగా ఉన్నవాళ్ళూ, కంటతడి పెట్టిన వాళ్ళూ, వాళ నిమాసి నవ్వుకుంటున్నవాళ్ళూ, కేవలం గోళ్లు గిల్లుకుంటున్నవాళ్ళూ– ఈ విధంగా ఉన్నారు జనం.

ఈ దృశ్యాన్ని చూస్తూ విస్తుపోయిన పోస్టుమన్ సన్యాసయ్యకి కడుపు దేవుకు పోయింది ఆపుకోలేక బయటికే అనేసాడు–

''హరి బగవంతుడా! ఏంవిటిదంతా? రోజుకు రోజూ ఇలా మారిపోతున్నారేంటి మనుషులంతా? విచారానిక్కూడ వింత వింత మొగాలే మొలవాలా!''

(అయిపోయింది)